# మహమ్మత్

★

రచయిత

రాయసం వేంకటరమణయ్య

★

1949

## —: ఇందువచ్చు పాత్రలు :—

1. ప్రకాశం.— ... (నాయకుడు)
2. ధనుంజయుడు } ... గూఢచారులు
3. నాగేశం }
4. భాస్కరం—: ... ప్రకాశం మిత్రుడు.
5. మురిపాలరావు— ... పురపాలకాధికారి.
6. మండలాధిపతి ... ,,
7. కోటీశ్వరుడు ... (చీకటి వ్యాపారకుడు)
8. కళ్యాణి:— ... (నాయకి) పురపాలకుని కుమార్తె
9. రంభ:— ... నాట్యకత్తె.

**మనవి:—**

నా చిరకాలమిత్రుడు పోలూరు రామచంద్రయ్యగారి దత్తపుత్రుడు రామమూర్తి నాట్యకళాసేవకుడే గాక, దేశసేవయందు నిమగ్నుడై యనేక పర్యాయములు లాఠీఛార్జిలకు గురియై జైలునకు గూడా వెళ్ళినాడు. ఈ నాటికీ మానవసేవకై పాటుపడుతూ జీవితమును గడుపుతూనే వున్నాడు. అట్టి మిత్రుడు నన్ను పలుసార్లు తన యభిమతానుసారముగా, బ్లాక్ మార్కెట్టును గురించియూ, లంచగొండితన నిర్మూలమును గురించియూ, నాటకమును వ్రాసినచో సాధ్యమైనంతవరకు ప్రచారము చేయగలనను కుతూహలముతో నడువగా జేసినాటకమును పక్షము రోజులలో నాకున్న కొలదిబుద్ధిబలముతో ముగింపగలిగితిని. గనుక పాఠక మహాశయులు చదివి లోటుపాటులను తెలుపగలిగినచో మరుముద్రణలో సరిజేసికొనగలను.

## హెచ్చరిక

నా అనుమతిలేనిదే యెవ్వరూ నే విధముగా యీ నాటకమును వినియోగింపరాదు. అతిక్రమించిన తగిన చర్య తీసుకొనగలను —

ఇట్లు

**రాయసం వేంకటరమ**

Inner Title Printed: Mathruk

జై హింద్

# మఱమ్మత్

ఉ॥ శ్రీ హరనాథబాబుని, ప్ర । సిద్ధరవీంద్రుని, సాయినాథునిన్
మోహనదాసు గాంధిని, ప్ర । మోదగుణుండు ప్రకాశబాబునున్
యోహావపండితుండధిపు । డాంగ్లవిరోధుడౌ సుభాషునున్
బాహుయుగంబులన్ ముడిచి । ప్రార్థన జేయుదు చిత్తశుద్ధికై॥

## 1

[కళ్యాణిపాడుతూ ప్రకాశుని గదిలోనికి ప్రవేశించును. దేశనాయకుల చిత్రపటాలతో గది యలంకరింపబడి యుండును. గది నాలుగుమూలలూ పారజూచి కళ్యాణి]

బావా! బావా! ఇంకా యింటికిరాలేదా......?...

చ॥ కనుపడ డేల సౌధమున । గాంధిసముండు ప్రకాశుబావ, పా
వనుడగు నెహ్రుజీకబురు । పంపగఢిల్లి పురాని కేగెనో
తెనుఁగు జనాళిపై న్వైరుల । దేలుచునుండఁగ చూడలేక "జే"
యనుచు పతాకధారుఁడయి । యాత్రముతో దరిజేర్పనేగెనో!

(బీరువాలూ, డ్రాయర్లూ వెతకుతూ మాబావగారి దుస్తులూ, వస్త్రువులూ కూడా కానుపించుటలేదు. కారణమేమైయుండునోగదా.

ఉ॥ బావరచించుకాంగ్రెసు ప్ర । బంధసుమంబులు లేనెలేవు, మా
బావధరించు ఖాదివలి । వమ్ములుయైనను లేవు, నిత్యమున్
బావవరించుపత్రికలు । బల్లలపైసగు పింపిలేదు, మా
బావయెటేగెనో గృహము । బాసి విరక్తినిజెంది మావయిన్.

బావురుమని పోతున్నయీ భవనములో నిమిషమొక యుగముగా నున్నది. గ్రంధపారాయణలో లీనమై పోదామనుకున్నా బుద్ధి

నిలువలేకున్నాను. బావలేని లోపముచే కాబోలును ఆకలికూడా దూరమైపోయినది. ఏమొచ్చినదో సమయానికి యీరేడియోకూడా వియోగసంబంధ యనుబంధములనే యాలాపిస్తున్నది. అబ్బా! వినలేను. బావలేని యీ లోకమంతా యంధకార బంధురమై పోయినదే! అయ్యో బావా! నన్ను శూన్యగృహమున కుప్పించిపోయి బంధించి పోయావా...

పుర:— (ప్రవేశించును) అమ్మాయీ! అమ్మాయీ!
కళ్యా:— వచ్చావా నాన్నా...! (కళ్ళనీళ్ళు తుడుచుకొనుచు)
పుర:— వచ్చానుగాని తల్లీ! ఎవరికమ్మా అశ్రుతర్పణా లిడుస్తున్నావూ..? చనిపోయిన నీతల్లి తలపున కొచ్చిందా...?...
కళ్యా:— అందుకుకాదునాన్నా!
పుర:— మరెందుకమ్మా...?...
కళ్యా:— ఎందుకైతే నేమిగాని, నాన్నా!

సీ॥ ఆంధ్రవీరులశక్తి । యాంధ్రశూరులయుక్తి
యణగారెననుచుద్భు । యల్లుఁడేడి?
తెనుఁగుబాసలకీర్తి । తెనుఁగుకాపుటదీప్తి
యగుపింపదని యూర్చు । యధిపుఁడేడి?
మదరాసు తమదని । వదరిన తమిళుల
గదమిన విమల ప్రకాశుఁడేడి...?
ఆర్జించినటువంటి । యా స్విపాస్తులజాళు
వార్చిన గంభీర । భావుఁడేడి....?
తే॥ పదవి వా... ...రక్షకుఁడో! బావయేడి ?
గీతగీయని దివ్య వ! కీలు యేడి ?
చేయి చాచని యాంధ్రకు ! చేలుఁడేడి
యేడి చూపింపుమో తండ్రి ! నేడు నాకు

పుర:— ఓహో! అందుకా! ఇంకెందుకో ననుకున్నాను. అర్థమైనదిలే!

కళ్యా:— దాపరిక మెందుకూ? అందుకేనా నాన్నా!

పుర:— ఈ మాత్రందానికే కంట తడిపెడుతున్నావా తల్లీ! వాడు కోరమాలిన కోరివియై పోయాడు. గనుక వాడిని నేనే లేచి పోమనినాను.

కళ్యా:— ఎందుకు లేచిపోమనినావు నాన్నా!

పుర:— నాకు వాని నడవడిక నచ్చలేదు. ఎంతకాలమని వోర్చు కొనేదీ? అంతా విరుద్ధమే; చేయమనినది చేయడుకదా! మానమనినది మానడుకదా వాడిచదువు కోసరం బోలెడంత తగలేసిన దానికిగాను ప్రతిఫలం చిల్లిగవ్వకూడా రాలేదు. చూస్తూ యెంతకాలమని వోర్చుకొనేది తల్లీ! దొరకిన గౌరవ నీయమయిన పదవికిగూడా గుండుసున్నా పెట్టినాడాయెను. అదేమంటే యపర గాంధీ నంటాడు. ఇప్పటికైనా యేదో వొక పదవికి ప్రాకులాడడా మనుకుంటే ప్రాణాలు తీసుకుంటా నంటాడుగా! తనతోపాటు త్యాగంచేసిన మహానాయకు లెందరెందరో దేశపాలనా కీలక స్థానాల నాక్రమించుకొని పెక్కు విధాల బాగుపడిపోతుంటే తాను శ్రీరంగనీతుల చెబుతూ వృధా కాలహరణంతో భీష్మించుకొని కూర్చోవ టం మానుష భంగంకాదూ; పైగా తాను యవలంభించిన యసంబద్ధ సిద్ధాంతాలనే నాకుకూడా బోధింపాలనని చూశాడు కాని వాడికి నేను లొంగుతానా! తాతకు దగ్గులు నేర్పు తాడా వెధవనాగన్న. అందుకే కడుపు రగిలి తరిమిపారేశాను.

కళ్యా:— ఆయనగారి పై నీకెంతో వాత్సల్యత కలిగి వుండేదికదా అదంతా యేమైపోయినది నాన్నా

పుర:— వాని దినచర్యల వలన క్రమేపీ కరగి కరుడు గట్టిపోయినది.

కళ్యా:— అదీగాక నాన్నా! కస్తూరిమాత లాగు ప్రకాశంబావగారి తల్లి చరసాలలో దేశస్వాతంత్ర్య మహోద్యమానికి బలియై పోనున్న తుదిఘడియలలో, పాలుత్రాగు పసికూనను యదించిన దని నాలో నీవేగదా నుడివితివి.

పుర:— ఔను. అందుకే పాముకు పాలుపోసిన చందమైనది.

కళ్యా:— మరియూ ప్రకాశుని తండ్రి యీనాటి అసహాయని రాక్షరణ పోరాట మహాగ్నిజ్వాలా కీల కీలికలలో యేగిపోతూ నప్పుడు నెత్తురుతో వ్రాసి యంపిన లేఖలు యీనాటికీ మాసిపోకుండా మేలుకొలుపులు పాడుతూనే వున్నాయిగా. వారిని యింతలోనే మరచిపోయావా తండ్రీ ఒక్కడేగా వారి వంశానికి మిగిలాడూ! దయాదాక్షిణ్య రహితుడవై నీవే బావను చేయి విడచితే దిక్కులేని పక్షియైపోడూ వారి నామాంకురం లేకుండాపోతే పెద్దలరుణము తీర్చజాల గలుగుతావూ! యిదంతా ఆలోచింపకుండా తొందరపడి యెందుకు లేచిపోమనినావు నాన్నా!

పుర:— నాకుమాత్రం చింతలేదనుకున్నావా పిచ్చిదానా, తలంచుకుంటే గుండె గుభిల్లుమంటుంది. ఏమిచేస్తాను వానిమొండితనానికి యట్లుచేయక తప్పిందికాదు.

కళ్యా:— సహనముతో గుణపాఠమును నేర్పుకొన వలయునుగాని, వెడలగొడితే పరివర్తన కలుగుతుందా!

పుర:— అది కాదమ్మా! తల్లీ! నీకు చెప్పలేను, కొంతకాల మనుభవిస్తేనేగాని తెలిసిరాదు, కడుపు చురుకుముడితే వాడే వోస్తాడు. ఇప్పుడు మించిపోయేదేమీలేదు, అంతగా మించిపోతే పోనివ్వు బాగుపడేయోగము లేనప్పుడు నీవేమిచేస్తావు నేనేమి చేస్తాను.

కళ్యా:— బావలేకపోతే నాకేమోదిగులు దిగులుగా వుంటుంది నాన్నా!

పుర:— నీవుకూడా పెద్దదానవైతున్నావుకదూ అందుకని వుంటుందిలే! ఇక సోది చెబుతూ కూర్చోడానికి వీలులేదు. బైట నాకోసరం మండలాధిపతిగారు వేచియున్నారు, పోతున్నాను. (నిష్క్రమించును.)

కళ్యా:— బావలేదనే కామాలెను దాగిన యవ్వనంకూడా తొంగి
చూచింది. నాకు కావాలసింది ప్రకాశమేగా పోయి.వేడుకొంటే
యనుగ్రహింపకుంటాడా! బావా! ఎందున్నావో కదా!

(తెరవ్రాలును)

# 2

[ప్రకాశం కార్యాలయంలో యేకాంతముగా వరుండి తెలుగుతల్లిని చూచినట్లు విభ్రాంతితో లేచుచూ]

ప్రకా:— సంతోషపడు మమ్మా!

సీ॥ విజయహారము లేయ । విజయవాడను దుర్గ
కొలువుతీరినదివో । తెలుఁగుతల్లి
మకుటాదులీయ శ్రీ । మంగళగిరి పాన
కాలయ్య కలడు న । న్నన్నతల్లి
తిరుపతి రమణుండు । తిరుగుచున్నాడు
యాభరణాలీయ । యనుఁగుతల్లి
సింహాద్రియప్పన్న । సింహాసనం బీయ
సిద్ధమైయున్నాడు । చిట్టితల్లి
తే॥ కృష్ణ గోదావరీనదుల్ । కూడినీదు
పాదరాజీవముల పూజ । వరుపఁగాను
పరవశత్వము నొందుచు । గిరులదాటి
యరుగుచెంచుచునుండె ది । వ్యాంధ్రజననీ.

నాయకులు మరమ్మత్తు చేయడానికి పూనుకున్నారు యిక నీ కష్టాలు తీరిపోగలవులే తల్లీ!

భాస్కరం:— (ప్రవేసించి) నమస్తే ప్రకాశ్!

ధనుంజయుడు ఋషివేషముతో:— నమస్తే సహోదరా!

నాగేశంకూడా ఋషివేషములో:— నమస్తే కాంగ్రెస్‌కిశోరా!

ప్రకాశం:— నమస్తే దయచేయుండి.

ధనుం:— దయచేస్తున్నాము.

ప్రకా:—పోయిన పని పూర్తియైనదా...?

నాగే:— ముడుపులు చెల్లించుకొంటే యెందుకు కాదూ!

భాస్క:— ఈ వేషాలలోనే పోయినారా...?

ధను:— ఈ వేషాలలో యెందుకు పోతాము...?

ప్రకా:—అంటే లంచాలు పోసి యుద్యోగాలను సంపాదించుకొని నా రన్నమాట...

భాస్క:— ఔను, మన యీమిత్రులు వెండికంచాలు లంచాలిచ్చి సంపాదించుకొనినారు...

ప్రకా:—హరి! హరీ! ఎవరెవరికిచ్చారూ...?

ధనుం:— ఇంకెవరికీ మిమ్ముల్ను తరిమిపారేసిన మీ మామగారికే...

నాగే:— అంటే పురపాలనాధికారియగు మురహరిరావుగారికీ ఆయన యనుచరులకు కూడా

ప్రకా:— శివ! శివ! కాంగ్రెసుతో పుట్టి, కాంగ్రెసుతో పెరిగి, దేశ సేవతో వ్యవహరిస్తున్న మీరే లంచాలుపోసి యుద్యోగా లార్జించారంటే సంస్థకెంత తలనొప్పిని కలుగజేశారో తరిస్తే మీకే తెలుస్తుంది.

భాస్క:— కాంగ్రెసుతో పుట్టి కాంగ్రెసులో పెరిగి కాంగ్రెసువార్ల మనే ధీమాతో పరిపాలించుతూన్న మీ మామగారు లంచాలను స్వీకరిస్తూంటే సంస్థకు తలనొప్పి లేదా...?

ప్రకా:— ఈ తలనొప్పికి మందైనా యున్నది, ఆ తలనొప్పికి మందు కూడా పనిచేయలేదు మిత్రమా!

సీ॥ ఈనాటిలంచాల । బాగాసురుల కూల్చి
వేసెడినాయకుల్ । వెలితిపడిర
నేటి దుర్వ్యాపార । మేటికోటులనేర్చి
ప్రేల్చివేసెడి ఘనుల్ । పెరుగలేద
జారిణీజారుల । జాహ్నవీనదిలోన
కలిపెడివక్త్రిలే । కలంగలేద
కులకక్షలను బెట్టు । క్రూరుల హృదిమార్చు
విదురులు యీనాడు । నిదురగసిర

తే॥ హింసచేసెడి హీనాతి । హీనజనుల
మనసుమారగ జేసెడి ! మహితయశుఁడు
గాంధిదేవుండు మనకింక । కానఁబడడ
సాయపడ బోసుబాబైన । సాగిరాడ.

ధను:— క్షమింపండి. ఆ పాపపరిహారార్థమై విరామము దొరకినపు
దల్లా దేశసేవా మీాదు మిక్కిలి మీా సేవకూ[illegible] చేస్తాము.
భాను:— చేసినపాపం చెబితేపోతుంది. గనుక నేనుకూడా నొక
మహాపాపం చేసి వొచ్చాను.
ప్రకా:— నీవుకూడానా...?
భాస్క:— చిత్తం ! మనవిచేస్తున్నాను వినండి అమ్మాయి వివాహా
నికి యతి జరుపురుగా బియ్యం కావలసొచ్చింది. ఫిర్కా
యాఫీసరువారి యొద్దకు పోతే తాలూకా యాఫీసరుగారి
కడకు పోయిరామన్నారు, ఇక అక్కడకుపోతే వారు జిల్లా
యాఫీసరువారి వద్దకు పోయి రమ్మన కుందురాయని యెంచి,
వారిచుట్టూ వీరిచుట్టూ తిరగలేకా వారికీ వీరికీ అడిగిన ప్రతి
వారికీ ముడుపులు చెల్లించుకోలేక విరమించి యేకంగా కోటీ
శుని చీకటి కొట్టుదరికి పోయాను.
ప్రకా:— ఎందుకూ...?
భాను:— ఇంకెందుకూ; చీకటి వ్యాపారకులలో నగ్రగణ్యుండాయన
గారే గనుక.

ధను:— నరే జరిగిన దేమిటీ...?

భాస్క:— ఇంకా యేమి జరుగుతుందీ, ఆతడడిగినంత ఇచ్చి వచ్చి నన్ని బియ్యాన్ని పుచ్చుకొని పోవటమే జరిగింది. జరుగు తున్నది కూడాను.

ప్రకా:— ప్రభుత్వము వారికి తెలియజేయక యెందుకిచ్చావు...? మనలాంటివారే యిటువంటి హీనతనానికి తావిస్తే తదితరుల గతి యేరకముగా తెల్లవారుతుందీ...

భాస్క:— ఏమిచేస్తాము, వారు గణించుకొనుచున్న ద్రవ్యములో సంబంధమున్న యధికారులు నంజుతున్నారు గనుకనే మన లాంటివారు మాతులు బిగించుకోవలసొచ్చింది.

ధను:— అంతకన్నా గత్యంతరం లేదు.

ప్రకా;— అబ్బా! ఇక వినలేను భాస్కరం! ఇటువంటి విచారకర వార్తలను విని సహింపలేనుకూడా, చేదోడు వాదోడుగా దేశ సేవ చేస్తున్న తమరుకూడా యిటువంటి యరిష్టానికి దోహద మిచ్చారంటే దేశమాతకు, దేశనాయకులకూ తలనొప్పిని కలుగజేశారన్నమాట, ఇక మీలో వ్యవహారిస్తేమలిన హృద యునిగా భావిస్తుంది భవిష్యత్ప్రపంచము గనుక రాం! రాం! నాకు సెలవీయండి వేయితలలతో కులుకుతూ వస్తున్న .. ఘోమరాకాసి నోటిలో కూరుకొనిపోవుటకు సెలవిప్పించండి లంచాలను గైకొని పందిరిమంచాలపై పొరలాడుతున్న అధి కారుల మరకలాలలో మదీయరుధిరమును పిండి పోయడానికి సెలవీయండి, చీకటివ్యాపారుల ధాకకు నిలువలేక హాగాంధీ దేవాయని కూలిపోతూన్న నాసాటి సోదర సోదరీమణులతో కలసి యేకమై పోనీయండి. ఇక మీయెదుట నిలువలేను.

సీ॥ నిజముగా మీరలు । నిరుపేదలకు సేవ
జేయుగా దలంచిన । శ్రేష్టులేన
వాస్తవమ్ముగ దుష్ట । వ్యాపారకులగూల్ప
దలంచి వచ్చిన మహా । దాతలేన

కోర్కెతోడను లంచ । గొండుల సమముగా
కదలివచ్చిన యుగ్ర । గణ్యులేన
అనుకొన్న భంగియి । య్యాంధ్రరాష్ట్రము కోర
కాహవమ్మును జేయు । యనుజులేన
తే॥ భీకరాకారధారులై । కేకలిడుతు
బాకులనుదూసి బహు పైకి । దూకుతున్న
యా ప్రజాద్రోహకుల నెల్ల । నడ్డగింప
దలచి వచ్చిన హరిజనో । ద్ధారులేన.

కారు! మీరు సరియైన కాంగ్రెసువారలు కానేకారు. మీరం కూడ పురపాలకునితో కలిసిపోతే చిక్కు నివారణైతు[illegible].

భాస్క:— ప్రకాశ్ క్షమింపుము.

ధను:— మాకు తెలియకచేయలేదు. తెలిసియే మేమూకిరుగా సంచరించాము. ఆవిధముగా మేమెందులకు సంచరింపవలసొచ్చినదో మునుముందు మీకే తెలుస్తుంది.

నాగే:— మీ చలువన గూఢచారులము కావలసిన యోగము కలిగినది గనుకనే చేశాము.

భాస్క:— మేము దగాకాంగ్రెస్ సేవకులము కాము దగాకాంగ్రెసు సేవకులను పాదాక్రాంతుల జేసుకొను గూఢచారులము గనుకనే చేశాము.

ధను:— మేము లంచాలకాసించు యుద్యోగస్తులము కాబోము లంచములను పుచ్చుకొని సంచారము చేస్తున్న యుద్యోగస్తులను పట్టుకొను యపరాధ పరిశోధకులము గనుకనే యటుల ప్రవర్తించాము.

భాస్క:— ఈ వేతనారహిత పరిశోధకులను విశ్వసింపండి.

ప్రకా:— మిత్రులారా! మిమ్ము మీ ప్రవర్తనలనూ పూర్తిగా అర్థము చేసుకొనలేక వ్యర్థ ప్రలాపములాడాను గనుక నన్ను మీరే క్షమియింపవలసి యున్నది.

ధనుం:— జగత్కల్యాణమునకై మేమీనూతన తరవ్యూహాలను పన్నినాము ప్రకాశ్!

ప్రకా:— మీరు పన్నిన అసమాన వ్యూహాలను సామాన్యులు ఛేధింపజాలరు కూడా.

ధను:— మేము సామాన్య దుస్తులలోనే ఆయాయుద్యోగాలను చేస్తాము. దేశసేవాకైంకర్య సమయాలలో పుక్కటివచాలను తొడగి ప్రతికక్షులను ఢీకొంటాము.

నాగే:— దీక్షానిమగ్నులమై దుండగీండ్రతో పోరాడుతాము. లంచ దూరులగు వారికి మ్రొక్కుతాము.

ధను:— మీతో కలసి మేమీకాషాయ ఖాదీ వస్త్రధారణలోనే నుస్థిరవైభవోపేతమగు రామరాజ్యమును స్థాపిస్తాము.

భాస్క:— జై భారతమాతకు జై

ధను:— ప్రకాశుబాబుకూ జై

ఎల్లరూ కలసి - లంచగొండులు నశించాలీ దోపిడీ వ్యాపారకులు గతించాలి (అని కేకలు వేయుచుందురు.)

(తెరవ్రాలును)

## 3

[మరునాటి సాయంసమయమువేళ బీచీవొడ్డున మండలాధిపతి పురబాలకుడును కలసి షికారులుచేయుచుండగా కోటీశం ప్రవేసించును.]

కోటీ:— బాబూ! నమస్కారాలు...

పుర:— ఎక్కడనుంచోయ్! కోటీశం!

మండ:— బీచికి షికారుగావొచ్చాడేమో...!

పుర:— ఏమోయ్! అందుకేనా..?

కోటీ:— మాలాంటి వ్యాపారస్తులు లాభాలకోసరమే షికారులు చేస్తారు.

మండ:— నిజమే! లాభము లేని సెట్టి వరదన పోడు...

పు:— సరే విశేషాలున్నాయా...?

కోటీ:— విశేషాలున్నాయి కాని బాబూ! మీ మేనల్లుడుగారు యిరువురు బైరాగులతో కలసి తిరుగుతున్నాడు.

పుర:— వాడు కూడా బైరాగులలో కలసిపోయే యోగము కలదు గనుకనే తిరుగుతున్నాడు...

మండ— తల్లితండ్రులు లేని పిల్లవాడు తమరైనా జాగ్రత్త పడక పోతే బొత్తుగా చెడిపోతాడు...

పుర:— చెడిపోయాడు గనుకనే యింటినుంచి గెంటి పారే యించానోయ్!

కోటీ:— ఫలానా వారి కబ్జవాడు "జై సీతారాం" అని బైరాగులతో కలసి తిరుగుతున్నాడంటే తమకు మాత్రం చిన్నతనం కాదా స్వామీ ?

పుర:— అలవిగాకపోతే యేమి చేయమంటావోయ్ కోటీశం, మరీ వాడి విపరీత ధోరణిని విని సహింపలేక పోయాను. ప్రజల సొత్తును ప్రజలకే విని యోగపరపాలట, విపరీత లాభాలు గణింపరాదుట, లంచాలు గైకొనకూడదుట, పురాలను వైకుంఠపురాలను చేయాలట మనమంతా సత్యసంధులం కావాలట, సమానహక్కులుండాలట, ఇంకా వాడి ముఖముట, వాడి మోరట, ఎక్కడ చేస్తామోయ్! అందుకే ఆ పీడాకారాన్ని వొదలించుకున్నాను.

కోటీ:— బాబూ! మీరు కూడా తొందర పడ్డారనుకుంటాను. ఏమంటే చదివినవాడూ, ప్రపంచానుభవము కలవాడూ గనుక లోగడ స్వాతంత్ర్య దినోత్సవాలకూ, ఎన్నికలకూ ఖర్చు చేసిన సొమ్మును రాబట్టుకొనుటకే యీ హంగామా చేయాలసొచ్చినదని విపులీకరిస్తే వినేవాడేనేమో! తొందర పడ్డారే...?

పుర:— చెప్పిచెప్పి విసుకెత్తిపోబట్టే తరిమిపారేశాను.

కోటీ:— ఐతే మంచిపనే చేశారు...

మండ:— అంతవాడైనాడుగా...!

పుర:—ఆగొడవ పోనియ్యి మన గొడవేమిటో తొందరగా ముగించు.

కోటీ:— గొడవా లేదూ గిడవా లేదు. అంతా సరిచేశాను మా బావ మరదికికూడా ఐరన్ కోటా యిప్పిస్తే మూడు వేలరూప్యములు యిస్తానన్నాడు. సగమిచ్చాడుకూడాను. పుచ్చుకోండి (అని యిచ్చును)

పుర:— (పుచ్చుకొనుచూ) సరే తరువాత

కోటీ:— ఇక మా మేనమామ కూతురు పెనిమిటికి సిమెంటుకోటా యిప్పిస్తే ఆతగాడుకూడా ఐదు వేలరూపాయల నగదు ముడుపు చెల్లించుకుంటా నన్నాడు ..

మండ:— ఎప్పుడో యిస్తే లాభం లేదు...

పుర;— అవ్వ చచ్చి తాత ముండమోసిననాడు యిస్తానంటే పనులు సానుకూలపడతాయి టోయ్.

మండ:— ఆయిచ్చేదంతా మా బొక్కసములోనే పడేదా! తలా కాస్త చప్పరిస్తేనేగా పని పూర్తి యయ్యేదీ కొంతకాలంనుంచీ యనుభవిస్తున్నవాడివికదా నీకు మాత్రం తెలియదూ..?

కోటీ:— చిత్రం! ఎందుకు తెలియదూ? ఈ చేతితోనేగా యెన్నో వేలు దాఖలు చేసుకొనినాను. కాబట్టి రేపో మాపో పూర్తి జేస్తారేలెండి.

మం:— మరి నీ దావాను గురించి యాలోచించు కొన్నావా...?

కోటీ:— ఆలోచించుకొనేదేమున్నదీ యీ యారువేల రూపాయలు పుచ్చుకొని త్రోసిపారేయించండి.

మం:— మరీ యింతస్వల్పంగా తెచ్చావేమోయ్.

కోటీ:— ఈసారికి తృప్తిపడండి. మీకూ మాకూ యీ చుట్టరికం యింతటితో తెగిపోయేది కాదుగా.

మండ:— అచ్చా (అంటూ పుచ్చుకొనును)

కోటీ:— మరచేపోయాను మరల అగ్రహారీకుని కుమారుడు కానుపించాడు బాబూ!

పుర:— ఓహో వాడా! ఐతే యేమైనా కలిగినవాడేనా?

కోటీ:— కలిగినవాడే నూరు యెకరముల నల్లరేగడ మాగానిభూమి వున్నది లేకేమి రోగమా! బీకాంచదివాడు కూడాను.

మండ:— ఏమన్నాడూ...?

కోటీ:— తగిన యుద్యోగమిప్పిస్తే కావలసినంత ముడుపును చెల్లించుకుంటా నన్నాడు,

పుర:— ముడుపులోనహా రేపు తీసుకొనిరా...?

కోటీ:— చిత్తం!

పుర:— మరచేపోయానోయ్ కోటీశం! మనలో యేకీభవింపగల కౌటాక్షరులు కావాలోయ్! నీకు తెలిసినవారుంటే చూస్తావా...?

కోటీ:— మనకు యేనాటక మాడమంటే ఆనాటకమాడడానికి దొప్పలపూడి సర్వయ్య, దోనెపూడి మునలయ్య గార లున్నారుగా స్వామీ!

పుర:— అచ్చా! ఉంటే యింకేమోయ్ కోటీశం, రేపు యేర్పాటు చేయబోయే విందుకు వారితోనహా నీవు హాజరు కావాల సుంటుంది. నరేనా.

కోటీ:— చిత్తం! ఇక శలవా.

పుర:— మంచిది క్షేమానపోయి లాభానరా.

(తెర వ్రాలును)

## 4

[మునిసిపల్ పార్కులో గాంధీజీ శిలావిగ్రహం మెరుస్తుంటుంది. మరియొక వైపునుంచి ప్రకాశం నిరుత్సాహ పూరిత హృదయముతో ప్రవేశిస్తు]

స్వాతంత్రిము లభించినదికాని యింకా ప్రజలకు శాంతి సౌభాగ్యాలు సిద్ధింపలేదు. కారణము లంచగొండులే, కారకులు దోపిడి

వ్యాపారకులే, కర్షకులు ధనికులే, కర్తలు పదవీవ్యామోహాకులే, కళాపకులు బహువిధసిద్ధాంత రాద్ధాంత శోభాంతకులే, ఏనాడు ప్రజానీకములో స్వార్థయనూయతా వివాదాలు నశిస్తాయో ఆనాడే దేశం బాగుపడుతుంది. ఏరోజున లంచగొండులు నశిస్తారో ఆరోజుననే దేశం సుభిక్షమైపోతుంది. ఏఘడియ నదోపిడీవ్యాపారము రూపుమాసిపోతుందో అఘడియనే లోకంబమరలోకమై పోతుంది. ఏముహూర్తమున పదవీవ్యామోహాము పటాపంచలై బంగాళాఖాతమున కలసిపోతుందో ఆముహూర్తముననే సకలసస్యభరితమై భారతమాతశోభాయమానముగా వెలిగిపోతుంది. లేకపోతే దేశభాషలుపునరుద్దీపింపబడవు. అటుగాకపోతే దేశీయపరిశ్రమలు పరిపక్వదశకురాలేవు. గాకపోతే కళలూ, కవులూ, గాయకులూ, అగణిత విభవోపేతులు కాజాలరు. తగిన ప్రయత్నముచేయుకపోతే వైజ్ఞానిక పరిశోధనలూ వివిధవ్యవస్థలూ విశిష్టమై బలిష్టమైపోలేవు, పాలకులు పరామరిశచేయకపోతే భవిష్యత్ప్రపంచము మలినభూయిష్టమై పోతుంది. ప్రజలు జాగరతపడకపోతే సంఘశాస్త్రము, సంఘసర్వస్వమూ విఘ్నమై భగ్నమై పోతుంది. గనుక జాగ్రత్తపడుటయే ప్రజల ప్రథమకర్తవ్యము అరిగో బాపూజీ! స్వాతంత్ర్య భిక్షనొసంగిన పూజ్యబాపూజీ మరల సాక్షాత్కరించారు (పాదముల కడ్రవాలి) నాయీచర్మచక్షులకు యెన్నినాళ్లకు కానుపించితివయ్యా!

చ॥ అపుడొకనాడు మిమ్ము కను । లారగ గాంచి తరింపలేను యీ
నిపుణుడు నేడు పహా । నీయమనీషుడ పౌటచే నిరక
సుపురికి యేగుదెంచితివ । శుద్ధస్వరూపముజూపి ధన్యగా
నిపుడొనరింప మాపయిని । యింతటి ప్రేమ నదేల బాపుజీ!

మరచితిని జగత్పితా!

చ॥ అధముడు యెవ్వడో యొకడు।హత్యను జేసెను మిమ్ము టంచు; ప
త్త్రికముల పల్కుచుండ ప్రజ। వీనులతో విని వెఱ్ఱివానినై

కదలితి యిన్విధమ్ముగను । గాంధిమహాత్మ ! యుదారమైనచో
యిదివరకెల్ల నాకనుల । కిప్పుడు గోచరమైతి రేమయా !

అదియునూగాక శాంతిదాతా !

చ॥ కనుపడినారు మొన్ననొక । గ్రామములో నడివీధియందు, నా
కనులకు పండువౌనటుల । కన్పడినారు మఱొక్క వీధిలో
మనుజుల మధ్య జై భరత । మాతకు జైయని కన్నులిప్పితే
కనుపడుచుంటరేల చర । ఖా సహితంబుగ నెందుజూచినన్,

నీ యానతిని శిరసావహింపని మూఢుడననియా నాతో పలుకాడకున్నావు తండ్రీ !

చ॥ పలుకవదేమి నేడు బెజ । వాడపురమ్మున నిల్పి పిల్చినన్
జలుకవదేమి మూఢమత । చీడ నొగల్చెడి దివ్యబోధలన్
కొలచవదేమి మీప్రజలు । కొందరు లంచమశూచి బూచిరే
బలియగుచుండ దాస్యభవ । బంధన త్రెంపిన గాంధిగారివై

బాపూజీ! మీరే యీరీతి మౌనము వహించిన దోపిడి వ్యాపారకుల బారినుండి యీ బీద బిక్కులు జీవితాలను హాయిగా గడుపుకోజాలగలుగుతారా ! శాంతిదూతా ! లేక

చ॥ అలసితివో ప్రశాంతమగు । నాజికి మూలవిరాట్టువౌటచే
సొలసితివో ప్రజాదరయ । శోకుని చిహ్నవతారసేవచే
తొలగితివో స్వతంత్రత మిడి ! తోపక కస్తురిమాత చెంతకున్
గెలచితిమంచు చెప్పుటకు ! కేవలమిప్పుడు రూపముంచిటుల్.

మహాత్మాజీ! తమకు ఆకలి దప్పులు లేవా...? ఎండ కెండుతూ వరషానికి తడుస్తూ ఉపవాసదీక్షలో కదలకుండా యెన్నినాళ్ళు యీ నిర్జన ప్రదేశములో నిలువజాలగలుగుతారూ...?

చ॥ కదలక యెన్నిరోజు లిటు । గ్రామములో నివసింతువయ్య, యీ
విధముగ గాంధిబాబు నయి । విప్లవకారుల బాకు క్రిందుగా
నిదురను జెందగా తగునె । నీదగు రాట్నము త్రుప్పువట్టదే
కదలకయున్న కాంగ్రెసనద । గానుత రక్కసి కత్తిదూయదే.

(పట్టిచూస్తూ) తనుశరీరము రాయిలాగవున్నదేమి స్వామీ! ఉన్నరక్తమాంసాలు కాస్తా యేదేశద్రోహులైనా గ్రోలిపోయారా! కన్నులలో చెమ్మలేదే! ఏ పేదసాదలు జూరుకొనినారో గదా! అయ్యయ్యో!

సీ॥ లండనులో వాద । భండన జేసిన
గుండెలాయివి యెండి । యుండెనేమి
కదురులో వైరుల । కెదురుగా నడచిన
పదములా యివినాటి । పరుగు లేవి
స్వాతంత్ర్య లక్ష్మికి । స్వాగతం బొసంగిన
కన్నులా యివి నవ్వు । కున్నవేమి...
మువ్వన్నె జండాను । ముందుగా మోసిన
భుజములా యివి నిజ । రుజువుయేది

తే॥ జయముగైకొన్న సుచరఖ । చక్రమేది
జాలుమతభేదముల ఛందు । శస్త్రమేది
యేది యాగష్టు పదిహేను । తేది దనుక
నూదినటువంటి శంఖు । సునాదమేది...

తండ్రీ! మిమ్ము చూస్తే నాకేమో యయోమయముగా నున్నది. శిలాగాంధీజీవిగాని నిజమైన గాంధీజీవిగావు.

చ॥ నిజమగు బాపుజీవయిన । నిర్జనభూమిని నిల్చుటేల, యీ
సుజనని పిల్వవేల, పరి । శుద్ధుని జేయవదేల, కాచుతే
కుజనుడు యెవ్వడో యొకడు । కూల్చగ తాను శిలాస్వరూపులై
న జరుగ వెళ్లుచుంటిరి ప్ర । ణామములందుచు దేవుళీరిగా.

అయ్యయ్యో! ఆరోగ్యమైన యీ ప్రదేశమున దుర్గంధ భూయిష్టమైన ప్రదేశమున మందిరమైనా తుదకింత [illegible] లేని ప్రదేశమున పూజా పురస్కారములు లేకుండా జాలిమాలి యేయో చనాశూన్యులు ప్రతిష్టించి నారో కదా మహాత్మా! చూడ లేను మరమ్మత్తుచేయకయే చూడ లేను.... (అని పాదముల పడును)

కళ్యా:— (ప్రవేశించి) ప్రకాశ్! ప్రకాశ్!

ప్రకాశ్:— (తిరిగిచూచి) ఎవరు...?

కళ్యా;— నేనే కళ్యాణిని

ప్రకా:— ఎందుకొచ్చావూ....?

కల్యా:— కల్యాణదాయిని గనుక...

ప్రకా:— నీవ్వుకూడ రెండర్థాలుగ మాటలాడటం నేర్చుకున్నావా?

కల్యా:— మీపెడర్థాని కేమిగాని ప్రకాశం! ఆకోకిల తన ప్రియునతో కలసి యెంతహాయిగా యెంత ఆనందముగా గానసుధారసమును గ్రోలుతున్నదో చూచావా!

ప్రకా;— చూచాను ఈదరిద్రనారాయణులను చూచాను. యెరువిస్తే నీకన్నులతో కూడ చూస్తాను...

కల్యా:— మనముకూడ అంతహాయిగా కలసి మెలసి కళ్యాణీరాగమును యెన్నడాలాపింపజాల గలుగుతామో గదా!

ప్రకా:— మనము ముఖారీరాగమును యాలాపింప వలసినదియే...!

కల్యా:— ఎందు చేతా!...?

ప్రకా:— ఇంకా యీదేశములో నీతండ్రిలాంటి మోసకాండ్రగు సువేష విశ్వాస ఘాతకులుండుటచేత

కళ్యా:— వాళ్ళు లేకుండా పోతారా...?...

ప్రకా;— ప్రజలు తలచుకొంటే యెందుకుపోరూ...

కల్యా:— అందాకా ముఖారీరాగానికి యీ నవయువ్వనాంగి బలికావలసిన దేనా...?...

ప్రకా:— పోవలసినదే దేశము కొరకేగా యీ [illegible] యావ్వనసుఖాదులనే గాక తను [illegible] కూడా

అర్పితము చేసిపోయాడు. దేశీయుల సుఖోదయానికేగా కస్తూరిమాత జైలులో తనువును త్యజించింది, అంత యేలా దేశదాస్యవిముక్తికోరకేగా నా తలిదండ్రులు కనిన కుమారుని సహితమూ విడచి తొలగిపోయారు, నీకుమాత్రం తెలియదా కల్యాణీ!

కల్యా:— ప్రకాశం! దేశసేవ చేయవలయునను యాసక్తి నాకు లేకపోలేదు. కాని నాలోనున్న యావ్వనోద్రేకం యణచి పారేస్తున్నది. దాని బారినుండి తొలగదీస్తే నేనుకూడ మీా సేవా దేశసేవకూడా చేయజాలగలుగుతాను.

ప్రకా:— కార్యక్రమములో లీనమై తిరిగే జలపాక్షులకు యావ్వనోద్రేకం దూరమైపోతుంది. గడగడలాడిపోతుంది కూడాను. ఆ విధముగా సాధనచేసి చూస్తే నీకే తెలుస్తుంది.

కల్యా:— ఈ గణ్డంగడిస్తే చేస్తాను. కాని తాత్కాలికోద్రేకానికి యాహుతి వేస్తారా...?

పుర:— కళ్యాణీ! తృణాకాంతికే దాసోహమనరాదు. నీవు పవిత్రమగు భారతజాతి నారీమణివయినచో తొలుత దేశమును ప్రేమించి పిదప నన్ను ప్రేమింపుము. అప్పుడు నీ ప్రేమపాశమునకు బద్ధుడనై పోతాను. నీ సౌందర్యమును జూచి ముగ్ధుడనై పోతానేమోకూడాను. కాని యీస్థితిలో కార్యదీక్షా దివ్య కంకణాదులను విడనాడజాలను.

కల్యా:— ప్రకాశ్! అనుగ్రహింపుము. దాంపత్యసుఖమును కన్న మించిన సుఖమున్నదా, ? మీా తండ్రికి నీకన్నా కొలది యుక్తి ప్రాయభేదాలా సహించుటచే మన ఇరువురికి సంబంధము కేసుండ చేయువలయునని చూశారు. కాని యేకీభవిస్తే యెందుకు చేస్తారూ!

ప్రకా:— కల్యాణీ! దేశము యరాజకమై పోనున్నప్పుడు నిన్ను ప్రేమిస్తూ కూర్చుంటానా?

కల్యా:— యిష్టప్రకారం/ఇసిలాగు విహరిస్తే నేను భరిస్తానా

ప్రకా:— దేశయులు లంచగొండు ముఠావారి కఱకు పాదాల క్రింద
చితికిపోనున్నప్పుడు నిన్ను కొలుస్తూ కూర్చుంటానా? దేశ
వాసులు దోపిడీ వ్యాపారకుల ఘీంకారానికి ఆగలేక మాడి
పోతున్నప్పుడు నిన్ను కౌగలిస్తూ కూర్చుంటానా? ఆధునిక
మానవ సమాజములో వైజ్ఞానిక పరిశోధనలు కుంటుబడి
పోసున్నప్పుడు యెట్లావరిస్తానూ...?

కళ్యా:— గాంధీకస్తూరి దంపతులలాగు కలసి దేశసేవ చేతామని
భావిస్తున్నానుగాని నేనుమాత్ర ముద్ధరింపవలదంటున్నానా...?

ప్రకా:— మన సాంప్రదాయాలు, మనలలితకళలూ, మన శిల్పకళా
నిధులూ, కవులూ, గాయకులు, వివిధవ్యవస్తలు దురవస్థల
పాలై పోనున్నప్పుడు నీయధర సుధామృతమును గ్రోలు
తానా.?

కళ్యా:— ఒంటరిగావుండ లేనంటున్నానుకాని నేనుమాత్రం దేశా
నికి అపకారమును చేయమనుచున్నానా.?

ప్రకా:— జాతీయ పరిశ్రమలూ, జాతీయ విజ్ఞానాదులూ, పతనమై
పోతున్నప్పుడు నీతో జలక్రీడలాడుతూ కూర్చుంటానా.?
బూటకపు సిద్ధాంతులూ, బులిబూచకపు రాద్ధాంతులు కనక
గృహోలను నిర్మించుకొని యమాయిక ప్రజానీకానికి హాని
చేయాలనిహూంకరిస్తుంటే నీతో రతిక్రీడలూ, రాసక్రీడలూ
నలువుతూ కూర్చుంటానా! ?అంగోలక్ష్మణాయని బీదసాదలు
నిలువనీడ లేక, అద్దెగృహములలో భాధలు పడలేక చెట్టుగుట్ట
లపాలు కావలసిన యోగము దరికొస్తుంటే నన్ను కేళీవిలాస
మందిరములో మురళీవాయిస్తు కూర్చోమంటావా! ఒకచెంపన
మధ్యతరగతుల వారి యహాకారాలు మిన్నుముట్టి పోతుంటే
సరససల్లాపము లాడడూ నన్ను మేడలో రేడియో గానము
గ్రోలుతూ కూర్చోమంటావా..?

కళ్యా:— ఉపవాసదీక్షను విరమిస్తూ, నాకు మీా స్వర్గ్యసుఖమును
కలుగజేస్తూ భార్యాసహితుడవై వేదోక్తముగా దేశభక్తుడవై

విహరింప మరచున్నానుగాని నేనుమాత్ర మట్లాకూర్చొ
మంటానా. ?

ప్రకా:— అనూరాధావాసులు హతమారి పోవక మును పేసీలోల
కరి మొలకనవ్వులకు దాసోహమన లేను, చెన్నపట్టణము
ఆంధ్రుల చేజారిపోనున్నప్పుడు నీ వాలుకీలు జడలోని
సౌరభయుక్త శాంతి రహిత కుసుమాలను యాఘ్రాణిస్తూ
కూర్చొలేను విజయమును సాధించి పురుషనామమును సార్థ
కపరచి వివాహమాడుదును కాని మరియొక విధముగా నిన్ను
వాడు కొనజాలను కళ్యాణీ! నీవు నీ తండ్రికడ కేగుము. కస్తూరి
మాత లేని లోపమును తీర్పుము. నీ తండ్రికి తగిన బాటను
చూపుము. ( ఘడియారమును చూచి ) కాలహరణమైనది
పోయివస్తా? (నిష్క్రమించును )

కళ్యా:— హా ప్రకాశ్ ! నన్ను వీడిపోయావా !? ప్రకాశ్ ! చీకటి
అంతాచీకటి, ఈలోకమంతా చీకటి, ఈకటికచీకటిలో విడచి
పోతావా ప్రకాశ్ !

తెర వ్రాలును.

## 5

[మరునాడు పురపాలకుని విలాసభవనములో పురపాలకాధికారీ, మండలాధిపతి, కోటీశుడు, ధనుంజయుడు, నాగేశం వగైరా ప్రముఖులు యాసీనులై యుండగా నల్లయుచేయు పనివాండ్రు కేకులు వగైరాలను తెచ్చి బ్లాకుబల్లపై పెట్టి యేగుచుందురు. ధనుంజయుడూ, నాగేశంగారలు తప్ప మిగతా వారంతా నల్లటి దుస్తులలో నుందురు.]

మండ:— విందు జరుగుతున్నదిగాని చిందు బంగారమైన దే...!

నాగే:— రంభ చిందరబిందరైపోయినదేమో,,,!

ధను:— తేను కాలికి గజ్జె కట్టుకొంటున్నది.

మండ:— (తేనీరును గ్రోలుతూ) నాటు సరుకా...?

పుర:— కాదు సినిమాలలో మెదగిన మునగ త్తేగా యీ గిత్త...

కోటీ:— కాబట్టే దుత్తలాగున్నది. .

ధను:— సారాయి దొరకినన్నాళ్ళూ సన్నగోలుగానే వుండేది. దొరకకపోబట్టే దుత్తలాగా మారింది.

పరిచారకుడు ప్రవేసించి:— ప్రభూ! తమ దర్శనానికై యొక మహా కవీ, ఒక గాయకశిఖామణి మరికొందరు పండితాగ్రేసరులు ద్వారము కడ వేచియున్నారు, సెలవైనచో యేగుదెంచి వారివారి పాండిత్యప్రతిభా ప్రవీణాదులను ప్రకటిస్తారట...

పుర:— ఇప్పుడు వీలు లేదని చెప్పుము.

మండ:— ఇప్పుడేకాదు. అసలెప్పుడుకూడా మాతో ప్రయోజనము లేదనియే చెప్పుము.

ధనుం:—బాబూ వారినికూడా రానీయండి.

నాగే:— వారికి తగిన యవకాశములను కల్పించియేలినవారు పోషింపకపోతే మరెవరు పోషిస్తారూ?

పుర:— మనకు యీచిందులు చాలు లేవోయ్

పరిచా:— ఎరుకల యేనాదిపాముల, జాతులవారు సౌకర్యములు కావలయునని యర్జీ యిచ్చినారు.

పుర:— ఏడికారులే బుట్టదాఖలు చెయ్యి

ధను:— ఉద్యోగస్తులు జీతముల నభివృద్ధిపరపనిచో విరమింపనున్నామని యర్జీ పంపుకొనినారు.

మండ:— కొంపమీదికి రాకమునుపే పన్నులనధికముగా వేసి చాలినవేతనము లొసంగుటయే మంచిది

పుర:— సరే అపనే చేతాము.

కోటీ:— చిత్రం! మామిల్లు పనివారుకూడా కూలి చాలదని మొత్తుకొనుచున్నారు. గనుక వుత్పత్తిని హెచ్చుధరలకు విక్రయించుటకు యనుమతి యిప్పించండి.

మండ:— మా మామూలు మాకిస్తే యొదుకంగీకరింపమోయ్ కోటీశం!

పుర:— రంభా! ఇక నీపని పూర్తి చేసుకోవచ్చును.

రంభ:— నృత్యములో [ప్రవేసించి నమస్కరిస్తూ పాడుచుండును. అందరూ తన్మయత్తులై పోవుచుందురు]

పుర:— అచ్చా! అచ్చా!

మండ:— నేనుకూడా చాలా! మెచ్చా! మెచ్చా!

కోటీ:— మణిహారమిచ్చా (అని వేయును)

పుర:— దీని బుగ్గలను గిచ్చా! గిచ్చా!

కోటీ:— ఈనాటిలాభములో దీనికి భాగమిచ్చా! యిచ్చా!

నాగే:— దీనిని చూస్తేనే నాకు కచ్చ!

ధను:— వీరికి మరీయింత పిచ్చా!

పుర:— రంభా! మరల పాడుతూ నృత్యమునుచేయవూ?

ధను:— ఎందుకు చేయదూ...

నాగే:—(కెనలో) దివాంధులను చేయడానికేగా యిది దాపురించింది.

ధన:— దీని వ్యాపారానికి కంట్రోలు లేదు కామాలెను.

కోటీ:— ఈ సారి బాగుంటే కనకాభిషేకం జరుగుతుంది,

నాగే:— రేవనింగు లేదుగా!

రంభ.— చిత్తం! (అని మరల నృత్యమును చేయుచుండ కల్యాణి ప్రవేసించి అంధరి నీయెగాదిగాచూచి)

కల్యాణి:—

సీ॥ ఒకవైపుమదరాసు । నికమీాద యిడమను
తమిళుల విషయంబు । తలుపకుండ
అటువైపువోఢ్రులు । నప్పళింపగనున్న
నరిహద్దులనుసర్దు । పరుపకుండ

ఇటువైపు రణభేరి। కటిలులుగొడుచుండ
గమనింపకీఘునుల్। కడగనుండ
నలువైపులను మేఘ। నాధులు కనుపింప
మగవారు యీరీతి। మసలుచుండ

తే॥ చక్రచిహ్న పతాకంబు। శాంతిగనుచె
పరమ విఖ్యాతచరితుడౌ। వల్లభాయి
పారచూచినవీరల। పరువు, పదవు
లుండగా గలవెగులక। బండలనక.

(దాపునకొచ్చి కోపముతో చుర చుర చూస్తూ) నాన్నా! ఇదంతా యేమిటీ..,?

పుర:— నృత్యం
మండ:— అమరనృత్యం!
ధను:— (తనలో) కళలలో యిదియొక ప్రేతకళ...
నాగే:— (తనలో) నటనవిద్యలో యిదియొక నడమంతరపు విద్య
కోటీ:— ఇటువంటి విద్యలను పురపాలనాధికారియైన మీనాన్న గారు పోషిస్తున్నారు..
కల్యా:— వీరంతానో
పుర:— ఆనందిస్తున్నారు...
ధను:— మేమంతా ఆవలిస్తున్నాము...
నాగే:— (తనలో) ఆవురుమని యేడుస్తున్నాముకూడాను...
కళ్యా:— ఈనగారెవరూ..,?
ధను:— శ్రీ శ్రీ శ్రీ మండలాధిపతిగారు
కళ్యా:— శివ! శివ! అట్లాగా!
నాగే:— ఇకవీరు కోటీశ్వరులు
ధన:— ఇక మేము ప్రచ్ఛన్న ప్రేక్షకులము
కల్యా:— హరి! హరీ! వీరంతా కలసి పోషిస్తున్నారన్నమాట
ధను:— ఎవరినీ ?

కల్యా:— లంచగొండులనూ, చీకటి వ్యాపారకులనూ, వ్యభిచారులనూ, జూదరులనూ.

నాగే:— అంతేనా ?

కల్యా:— అంతకాన్నా వీరలింకేకళలను పోషింపజాల గలుగుతారూ

ధను:— విందులనూ, చిందులనూ పోషింపజాల గలుగుతారు లే

మండ:— నీ కూతురు యీరకముగా తయారైనదేమిటోయ్.

కోటీ:— (తనలో) సిట్టకొద్దిదైనా కూళ ఘనముగానే వున్నది.

పుర:— మొదటినుంచీ దీనికెంత చనువుయిచ్చుట నాదే తప్పు.

కల్యా:— కాదు! కాదు! వేడికోరి మీకీ పదవుల యిచ్చిన ప్రజల తప్పుకాని మీ తప్పుకాదు.

పుర:— ఇక చాలించి ఆవలికిపో...

కోటీ:— కోపమొస్తె కొంపమునుగుతుంది. త్వరగా దాటిపో

ధను:— బాణాసురావతారము కాల్చుకుముందే లేచిపో

నాగే:— దావున అనిరుద్ధుడైనా లేను...

కల్యా:— ప్రజల కొంపలతీసి యీ రకముగా బాగుపడిదామనుకున్నారా...?

పుర:— మంచిగా చెబుతుంటే వినేదిలేదా ...?

కల్యా:— మీరంతా యేకమై బానిసవిముక్త భారతదేశానికి చిచ్చు ముట్టిస్తుంటే వింటానా.?

పుర:— ఎక్కువగా ప్రేలిన ప్రకాశానికి పట్టిన దుర్గతియే నీకునూ పట్టగలదు,

కల్యా:— ప్రకాశం బావను వెడలగొట్టి యీ రకముగా కీర్తిని గణిస్తున్నారుగదా! ఇక నన్నుకూడా వెడలగొడితే యింకా కీర్తనీయులైపోతారు నాన్నా!

సీ॥ సిగ్గులేకుండ స్వేచ్ఛావనిలో పెద్దలు
మొద్దులై గద్దింప । హద్దుచెడదె
ఎగ్గులేకుండ యీ । యేలికమణులిట్లు
అంధులై పడియుండ । హంగుచెడదె

లజ్జలేకుండ యీ । లతాధికార్లంత
విందును గుణవంగ । విజయమగున
బుద్ధిలేకుండ యీ । యద్దె రంభలచేత
చిందును త్రొక్కింప । చిక్కగాదె

తే॥ సర్వ సంస్థలలో దివ్య । సంస్థయైన
మనదు కాంగ్రెస్సు సంస్థకు । మాటరాదె
ప్రజల విశ్వాసమును జూచి । వలసినట్టి
ఘనులు ఖలులైన కలహాగ్ని । కదగజనునె.

నాన్నా! మీకు వివేకము లేకపోతే యీ మండలాధిపతిగారి కేలవివేకం లేకుండా పోయినదీ వీరైనా మందలింపకూడదూ? పోతే యీ ధనుంజయుడైనా వారింప కూడదా? హరి! హరీ! నాగేశానికికూడా మతిపోయిందా, అనుకోవట మెందుకూ ఈ కోటీశునకు మొదలే బుద్ధిలేదు రంభా! వివాహంచేసుకో కూడదూ.? మీకులములో నానాకూళ్ళు కుడిచేయాచారము నీ వలన యింకా మిగిలిపోయిన దన్నమాట! ఛీ! ఛీ! దేశాన్ని రోతపుట్టించారు! యీ ఖర్చంతా పెట్టి బీదలకింత అన్నదానము చేసుకోకూడదూ? ఈవిధముగా విందులకూ చిందులకూ, సిగరెట్లకూ, చీట్లాటలకూ సిలుకుగుట్టలకూ, సీమటోపీలకూ, చిద్విలాసాలకూ ద్రవ్యమును తగులబెట్టుకోనకపోతే సద్వినియోగం చేసుకోరాదూ! బీదలసొత్తును బీదలకే వినియోగపరిచే కొంత పాపపరిహార మైపోతుందిగా! సిగ్గూబిడియములు లేక మేమంతా కాంగ్రెసు సేవా దురంధరుల మని పడావులు తీస్తారు. నిజమైన కాంగ్రెసు సభ్యులు యీ రకముగాసంచరిస్తారా? మన నెహ్రూ, పటేలు రాజాజీ పట్టాభీగారలకు తెలసిన సహించి వూరుకుంటారా మనమంతా ఆదర్శభారతీయులము కావలయునంటే వొక్కసారి మీ పూర్వుల చరిత్రలను సింహావలోకనం చేసిచూడండి, ఇకనైనా మన మహానాయకుల జీవిత గాథలను తలచిచూడండి ఆ నాటియశోకుని పరిపాలనా విధానమును స్మృతి పథానికి తెచ్చుకోండి. బాగు

పడండి, మీరే యింతటి ఘోర పాతకములను చేయుచున్నారంటే కడుపు తరుగుకొని పోవుచున్నది. అమరలోకమున కేగిన వో మా గాంధీదేవా! ఈ మాయా కాంగ్రెసు వాలా సరాధములకు యీ లోకములో శిక్ష లేదా! దేశము గాఢాంధకార యమమై పోవలసిన దేనా? పవిత్రమగు కాంగ్రెసు సిద్ధాంతములకు మాయని మచ్చను తెచ్చి యిచ్చుచున్న యీ దేశద్రోహులకు యముడు కూడా భయపడి తొలగి తిరుగుతున్నాడనుకుంటాను.

పుర:— ప్రకాశుగాడికి పట్టిన వెఱ్ఱియే దీనికికూడా పట్టినది.

మండ:— ఎందుకు పట్టదూ! ఒక బడిలోనేగా చదివినది.

ధను:— ఒక కొంపలోనేగా పెరిగినది.

నాగే:— ఒక కంచములోనే తిన్నారుకూడా.

పుర:— గనుక ఆ దోషగుణమే దీనికికూడా ఆపాదించింది.

మరు:— వాడిగాలే సోకింది.

పుర:— తగిన యౌషధ మీయకపోతె యిక యింట్లోనున్న వారలకుకూడ సోకుతుంది.

మండ:— వారికేగాదు యూరివారికికూడా...?

కోటి:— ఇదియొక రకమైన అంటువ్యాధి గనుక గ్రామ గ్రామములకూ అల్లుకొని పోవచ్చును.

మండ:— ఆ అంటువ్యాధులకు చికిత్సవున్నది. ఈ యంటువ్యాధికి చికిత్స లేదు...

ధను:— ఈ యంటువ్యాధి రంభకుకూడా అంటుకొంటుందేమో!

నాగే:— అంటుకోకుండా యింటికిపోయి తలంటుకొంటుందిలే.

ధను:— సాంబ్రాణిపొగతో సహా వేసుకొంటుంది.

కల్యా:— నిజముగా మీరలు మానవులు కారు...

పుర:— ఎక్కువగా ప్రేలిన గెంటివేయిస్తా పొతావా పోవే...

కల్యా:— పోతాను, ఎందుకుపోనూ! నాతోపాటు మీరుకూడా పోతారు.

సు:— ఔను కల్యాణబాధ లేకుండా పోతాము...

కల్యా:— ఈసారివచ్చే యెన్నికలలో ఊరూ పేరూ లేకుండా పోతారు; ధనమును శాసించి వోటులొనంగుటకు యీనాటి మానవ సమాజము కనుల మూసుకొని పాలు త్రాగుటలేదు. గనుక యీరకపువారంతా ఊడ్చుకొని పుష్పసీరు త్రాగడానికి యెందుకుపోరూ

నాగే:— మీలాగంటివారంతా పుట్టినింటిని గుల్లచేయకుండా పోతారా! .

పుర:— మరల యెన్నికలనాటి ముచ్చటి చూద్దాములేపో...

మండ:— ఇంతలో యెన్నికలో స్త్రీగా...?...

ధను:— రాని స్త్రీగా!

కోటీ:— ఒస్తై రానీయుండీ! ధనమును కురిపించుదాము...

పుర:— ఇకనీ ముష్టిబెదరింపులు చాలులే; ముందు గడపదిగిపో-

కల్యా:— పోతున్నా! శాంతి సమరోన్ముఖురాలనై పోతున్నా- పరిశ్రామికులతో కలసి లంచగొండుతన నిర్మూలనోపాయ కవచధారినై పోతున్నా! దొంగ వ్యాపార నరకాసురుల వధోద్యమ విహారాసక్తనై అపరసాత్రాజిత్తినై పోతున్నా. కొలది రోజులలో మీరుకూడా బీదల కన్నీటికడలిలో కలసి పులిసి పోతారు. ఛీ! ఛీ! ఇక మీ ముఖముల చూడజాలక పోతున్నా (అనుచూ నిష్క్రమించును)

పుర:— పోతె నాపీడాకారమే పోయినదిలేపో...

ధను:— ఆడపిల్లలు యేనాటికైనా పోక తప్పదులేపో

మండ:— ఇదంతా యెవరికోసరం

కోటీ:— ఆర్జించినదీ ఆర్జింపపోయేదీ తనకోసరమేగా

నాగే:— చాదస్తపు పిల్ల తెలుసుకోలేక పోయింది.

ధను:— పిల్లతోపాటు యిదంతా సంక్రమిస్తుందని ప్రకాశానికైనా తెలియకూడదూ...?...

మండ:— అమాత్రిపాలోచనవుంటే బాగుపడదూ

పుర:— మండలాధిపతిగారూ! ఈసారి ప్రకాశానికి మీరైనా చెప్పి చూడండిబాబూ! తిరిగి చూస్తాడేమో

ధను:— చూశావా! కన్నకడుపాయను కోసేసుకుంటే పోతుందా.

నాగే:— పెంచిన ప్రాణమాయను

మండ:— ఎక్కడికి పోతారూ-? తిరిగి తిరిగీ వాళ్ళేవస్తారు. సరే యెందుకైనా మంచిది యీసారి చెప్పిచూస్తాను

పుర:— చూడండి!

ధను:— చిందును చూడండి,

రంభ:— (నృత్యం ప్రారంభించును)

పుర:— అబ్బా! ఈరంభను పగలల్లాచూస్తే తృప్తితీర లేదు

మండ:— రేయికూడా వేయివిధాల వేయికన్నులతో దేవేంద్రుని లాగా చూడండి. తృప్తితీరుతుంది.

రంభ:— ఈయనగారు వేయికన్నులతో చూస్తె నేనునిజముగా రంభ నయిపోనూ...!

కోటీ:— మేమంతా వీరులమూ, కుబేరులము, సోమయాజులమూ కామూ

మండ:— ఇంకా నీతరఫున అపరపూర్వసీ మేనకలుంటే పిలిపించు రంభా! మేమంతా తీస్తాము.

రంభ:— మీరంతా అనుమతిస్తె చాలును కాని కోటిమంది పూర్వసీ మేనకాతిలోత్తములను తయారుచేయనూ..

ధను:— పులపాలనాధికారి గారికి వున్న నొకకూతురుకూడా నీవలన దేశాటనానికి పోయింది రంభా! దిగులుపడకుండా వీరిని చేసే భారము నీపైన వున్నది...!

రంభ:— చిత్తం! (అని నృత్యం చేయుచుండ తెరవాలును)

# 6

[వళాళింగారు, భాస్కరంగారు, ఋషివేషాలతో ధనుం జయ నాగేశంగారలు కాంగ్రెస్ కార్యాలయములో యాసీను లైయుండ తెరలేచును.]

ప్రకా:—...ఆ వొచ్చేదెవరు...? (తెరలోపాట)

భాస్క:—...కళ్యాణి.....

ధనుం:— హృదయంతోపాటు దుస్తులనుకూడా మార్చుకొనినదే...?

నాగే:— తన యాభరణాదులను బాపూజీ మందిర నిర్మాణానికి కర్పించి మరీ వొస్తున్నది.

ప్రకా:— ఎంతలో త్యాగశీలమై పోయినదీ...?

కళ్యాణి పాటను ముగించి—ప్రకాశ్...!

ప్రకా:— కళ్యాణీ! ఒచ్చావా ఎండలో కాళ్ళు కాలలేదా! నీపాద రక్షక లేమైనాయీ,..?

కళ్యా:— పాఠశాలనుంచి యెండలోపడి పోతున్న వొక బీదబాలి కామణికి యిచ్చుకొని వొచ్చేశాను ప్రకాశ్!

ప్రకా:— గొడుగు కూడానా.. ?

కళ్యా:— కదలలేక యెండలో కూర్చొని బిచ్చమడుగు కొనుచున్న కుంటి దానికి యింతకు ముందుగానే యిచ్చేశాను.

ప్రకా:— మంచిపనే చేశావు. ఇంతలో యింతమార్పు నీలో కలుగు తుందనుకోలేదు కళ్యాణీ!

ప్రకా:— ఇంటికిపోకుండా యెందుకొచ్చావూ...?

కళ్యా:— నిన్ను కలిమిన భూతమే నన్నుకూడా తరిమినది గనుక.

ప్రకా:— ఇకనావలె నీవుకూడా బాగుపడుతావు నంతోషమేగా.

భాస్క:— మీతోపాటు దేశంకూడ మఱిన్ని త్రవుతుంది

కళ్యా:— జరిగినగాథను వినిపిస్తాను. వింటారా...?

ప్రకా:— అక్కరలేదు మాకప్పుడే తెలిసిపోయినది.

కళ్యా:— మీాకెలా తెలిసినదీ...?

ప్రకా:— మాకడ జ్యోతిష్యులున్నారు గనుక.

కళ్యా:— అంటే గూఢచారులున్నారా..?

ప్రకా:— లేరనగలమా! వారునూ వున్నారు,

భాస్క:— కలరు కానివారు మానవులుకారు మానవాతీతులు.

ప్రకా:— వారు తెచ్చి యుంచిన రహస్య పత్రాలెన్నో వున్నాయి. ఇవి గోప్యమ యనుకొనక నీవుకూడా చూడుము.

భాస్క:— వీటివలన మన పురపాలనాధి కారుల స్థితిగతులు చాలా వరకు బోధపడగలవు.

కళ్యా:— (చకితురాలై) నిక్కముగా యీ పుత్తిరాలన్నీ మానాన్న గారికి దోపిడీవ్యాపారకులూ లంచగొండులూ రాసిన వేనా...?

ధను:— నిస్సందేహముగా వ్రాసిన వే...

నాగే;— వేసిన వేషమేయుకుండా యనేక మారువేషాలలో ప్రజా ద్రోహులకుటిల ప్రవర్తనా విధానాకుల శోధించి మాశోత్ర పురముల వేస్తుంటారు. మాపరిశోధకులు

కల్యా:— వీరెవరు...?

ప్రకా:— ఋషులు.

కల్యా:— వీరేనేమో గూఢచారులు!

భాస్క:— వీరుకారు వారు వేరేయున్నారు.

ప్రకా:— మన యీ దేశము పూర్వము ఋషుల మన్ననలగైకొని యేలబడినది. గనుక యీనాడు కూడా నాటి విధాన మేయను సరణీయమైనదని యర్థించాము.

కళ్యా:— ధన్యులము గనుక మనకువీరు లభించారు.

ధను:— మండలాధిపతిగారు వచ్చువేళ యైంది.

నాగే:— అదిగో రానే వస్తున్నారు.

ప్రకా:— నమస్తే! దయచేయుండి పెద్దలు.

భాస్క:— ఏలినవారు చాలా శ్రమపడివొచ్చారు.

మండ:— ఈ శ్రమంతా మీకొరకే

భాస్క:— ఈ కాంగ్రెసు కార్యాలయం మీరాకవలన పవిత్రమై పోయినది.

కల్యా:— గనుక యిక ఆవుపంచకమైన తీసుక రావలెను.

ధనుం:— గోమయుంచాలు.

మండ:— వీరెవరూ,?

ప్రకా:— మహాఋషులు

మండ:— ఈ కాలములోకూడ ఋషులున్నారా..?

కల్యా:- లేకపోతే లోకంయావములోకమైపోదూ...?

ప్రకా:—వీరైనావ్రుం శుశ్రవణావందంకలుగచేస్తారా...?

కల్యా:—చేస్తారు...

మండ:—ప్రకాశం! ఈకష్టమంతా మీకెందుకూ, కూటికి గుడ్డకూ రాని ప్రచారాలతో ప్రయోజనమేమైనా కలిగిందా?

ప్రకా:—ఇంకాకలుగలేదు కాని గలుగుతుందనే యాశమాత్రం లేక పోలేదు

ధను:— దేశములో ప్రతియొక మానవునకూ అన్నవస్త్రాలకు లోపం లేకుండా చేయాలననియే మాసంకల్పం.

మండ:—అదంతా పిచ్చియూహా! అట్లుచేయుటకు మీకేకాదు, ఆ ఫాలాక్షునకు కూడా తరముకాదు,

భాస్క:— ఎందుకుకాదో ప్రయత్నముచేసియే చూస్తాము.

మండ:—విరోధముడిగి మాతోమీరు యేకీభవిస్తె తగినపదవులను కూడా యిప్పిస్తాము.

ప్రకా:—మాకుపడవీవ్యామోహాములు లేవు స్వామీ?

భాస్క:—మీతోమాకు విరోధముకూడా లేదు.

కల్యా:—మీరుమ్మల నావేసించియున్న లంచగొండు మహాభూతము పైననే మాకు విరోధమున్నది.

ధను;—దోపిడివ్యాపార పెనుభూతము నకునూ మునుప్రబల విరోధులమే.

నాగే:—బీదజనవిరోధ దుర్యోధనాదులకు గర్భశత్రులము కాని మీకుశత్రులమా...?

మండ:— ఈకల్యాణిని రాజోపచారముగా సకలైశ్వర్యముతో సహా సమర్పించి మీమామగారు కాళ్ళు కడిగి కన్యధార పోస్తాడు, పోయించుకో.

ప్రకా;— బీదల కన్నీటి ధారలను గొనివచ్చి కాళ్ళను కడిగితే కడిగించుకోలేను దేవా...?.

కల్యా;— వీరిపాదాల[illegible]దివరకే ప్రక్షాళనము చేశాను యికవారు కడిగేదేమున్నదీ.? అత్తలు యేనాడో అత్తమామలు వేసి పోయారు. తదితరులలో మాకు పనియేలేదు.

మండ:—మేమంత అడుగులకు మడుగులొత్తుదుము, నిన్నొకబంగా రపు పిచ్చుకను చేస్తాము. సరేనా.?

ప్రకా;— అమృత మిడితే పుచ్చుకొంటాము కాని బీదల రక్తము యీయబడితే. పుచ్చుకొంటామా...

మండ;— మీచుట్టూ కళకపాన ప్రళయాగ్ని పర్వత ప్రాకారాలు ప్రేలనున్నవిసుమా!

కల్యా;— మీ ధర్మమాయని ఆహుతి యగుటకు సిద్ధముగానే యున్నాము.

మండ:— నామాట వినండి క్రూర భయంకర మానవ సంకల్పిత నూత్న వైతరుణీ నదిలో యీదలదూకెదరూ?

ధనుం:— మజిమ్మత్తు చేయుటకు.

ప్రకా;— బాబూ

ఉ॥ లంచముతాలవారికి స। లాములు గొట్టుచు మామలాగునే
పెంచి ధనంబు యేపగిది । పేదలగొంతుకు కోతునయ్యలో
నెంచగ లేరటయ్య యిటు । లేటికి మాపయి వైరమయ్య, సా
ధించుట మానుడయ్య, గుణధీరులు మీరలు కారటయ్యరో!

మండ;— లోకభయంకర వైరాగ్ని ప్రళయగుహ్య కారణ్యాలలో మీరు కాపురము చేయజాలగలరా

కల్యా;— ఎందుకుచేయులేమూ మాకడ అహింపా స్త్రియున్నది
మండ;— చెడిపోతారుసుమా!
భాస్క;— మీామాట వింటే యెందుకుచెడిపోమూ...
మండ,— పెద్దవారిమాట వింటే యెందుకు చెడిపోతారూ
ధను;— తాటిచెట్టుకూడా పెద్దదియే, మంచి కావలయునంటే
మంచినే యిస్తుంది చెడును కావలయునని యనుకొంటే కూడా
చెడును యిస్తుంది! ఏమిలాభం...
మండ:— తేలిన పరిపోర్టు యింతేనా...?
ప్రకా;— ఇంక కాస్త వున్నది.. విశదీకరిస్తున్నాను వినండి.

తే॥ ధరకుబేరులతోగూడి । తాముమమ్మ
దగ్ధమొనరింపవలెనని । తలచివచ్చి
పయిన పడుచున్న గూడెను । పట్టుదలతో
ప్రతిఘటింతుము దొంగ వ్యా । పారకులను,

మండ:— చెప్పవలసిన ముక్కలను చెప్పితిని, వినకపోతె యనుభ
విస్తారు.
కల్యా;— చిత్తం ఇక నామాటలను కూడా చెవున వేయనీయుండి.

తే॥ జన్మమెత్తినయందుకు । జాతి ఖ్యాతి
నిలుపలేనట్టి వారితో । పలుకుచున్న
వారలకు కూడ పాపంబు । జేరునెమొ
వేగవేంచేయుడీ లంచ । బేరమునకు

మండ;— లాభంలేదు యికపోతున్నా. (అని నిష్క్రమించును)
భాస్క;— వీనిపాచిక చూచావా?
ధను;— శకుని పాచికకైనా తిరుగు మంత్రమున్నది. కాని వీని పాచి
కకు తిరుగు మంత్రము లేదు...
నాగే;— ఎన్నికలు రానున్నవి. గనుక మనము యద్దు పడకుండా
వుంటే యింకా కొన్నాళ్ళు పీఠాలమీాద కూర్చోని లంచమనే
భూతమును కొలుస్తూ పేదల రక్తాన్ని పీల్చుదా మనుకొం
టున్నారు.

భాస్క;— గనుక మనము తాత్సారము చూపరాదు.
ధనుం;— ఈసారి ద్విగుణీకృతోత్సాహముతో కృషి. చేయవలెను.
కల్యా— చేసి తీరుతాముకూడాను.
ఎల్లరు;— జై ప్రకాశానికి జై!

(తెర వ్రాలును.)

# 7

[పురపాలకాధిగారు, కోటీసుడు, ధనుంజయుడు, నాగేశం పంతులుగారలు వసారాలో కూర్చొనియుండగా తెర లేచును]

పుర;— ఏమోయ్! కోటీశం!
కోటి;— చిత్తం! ఏమి శలవూ...
పుర;— రేపు రానున్న ఎన్నికలలో మనమంతా ఉపేక్షించి విజయమును సాధింపలేక పోయినచో చాలా కష్టనష్టములకు గురికావలసియుండును సుమా!
కోటి;— అంటే మనమేకాదు. కడుపునిండిన బేరగాండ్రంతా కారుమారు కావలసియుండును?
పుర;— ఔనుగనుక మీరంతా సర్వవిధములా కృషిని చేయవలసినదియే.
ధనుం;— చిత్తము, చేశాము.
నాగే;— చేస్తున్నాము.
కోటి;— ఇంకా చేస్తాముకూడాను.
పుర;— సినిమాహాలులలో స్లయిడ్సు వేయమనినారా...?
ధనుం;— చిత్తం వేస్తున్నారుకూడాను.
పుర;— మరచిపోయాను వాడికి కాగితము కోటా యిప్పించాముగా.
కోటి;— ఎవరికీ..?
పుర;— మంగలి గురుగోవిందానికి...
కోటీ:— ఔను, మొన్ననేగా యిప్పించారూ.?

ధను:— క్షవరవ్యాపారము చేస్తున్నాడు కూడాను ..

నాగే:— మొత్తంమీద కత్తిమీనహో క్షవర వ్యాపారములోనే యున్నాడు...

పుర— మనపేరు చెబితే వాడు నాలుగురీముల పేపరు యీయ లేదూ—?

ధను;— ఎందుకీయడూ! మన సొంతానికి కాదుగా?

నాగే:— ఈయకపోతే భూమట్టములో కలసిపోతాడు.

కోటీ;— పురల మంగలిపొదిరాదూ...?

పుర;— ఇస్తాడుగనుక అర్జంటుగా ఆనాలుగురీముల పేపరునూ గొని పోయి మన తాలూకు ముద్రాక్షరశాలలలో కరపత్రాలు గుద్దించండి.

ధను;— చిత్తం! మనపోట్ల వీరయ్య బాగా గుద్దించుకోని వస్తాడు.

కోటీ:— ఫరవాలేదు వాడైతే బాగానే గుద్దించుకోని వస్తాడు. అంతగా పనివారు బద్ధకిస్తే వాడే గుద్దిపారేస్తాడుకూడాను...

పుర;— మండలాధిపతిగారు టెక్సీకారును సప్లయి చేస్తానన్నాడు చేశాడా!?...

కోటీ:— చిత్తం! చేశాడు. దానిని కేన్వాసింగుకు వాడు కొనుచున్నాము...

పుర;— ఇబహీం సాయుబుకు పోలీసుదళాధిపతిగా ప్రమోషనిప్పించాము గనుక యాతడుకూడా మనకు పూర్తిగా సాయపడ వచ్చుననుకొంటాను...

ధనుం:— సాయపడతానన్నాడు కూడాను. వారిపేరు చెబితేనే పట్నం గడగడా వణకిపోతుంది. గనుక డొక్క చెక్కేసి మరీ వోటు లిప్పిస్తాడు. పైగా కాఫీ హోటళ్ళకు కాసీ ఖర్చు లేకుండా పురమాయిస్తాడు కూడా...

పురు;— ఇక మన మునిసిపాలిటీ యిలాకా డాక్టరులూ, గవర్నమెంటు యిలాకా డాక్టరులూ ప్రయివేటు డాక్టరులు, నేటివ్వు డాక్టరులూ, పశువుల డాక్టర్లూ, యాక్టర్లూకూడా ప్రచా

రానికి సాగిరావాలని ఘాటుగా గూటించి మరి చెప్పలేక పోయావా...?

నాగే:— పెద్దలు గనుక [illegible]యి మర్యాదాగా మన వైపుకు జారగుంజుకోవాలెను...

పుర:— సరేవారి సంగతి నేనే చూసుకొంటాను, కాని మీలోపాటు హైస్కూలు టీచర్లూ, కాలేజీ టీచర్లూ, బోర్డుస్కూళ్ళ టీచర్లూ, గ్రాంటుస్కూళ్ళ టీచర్లూ, ప్రొఫెసర్లూ-లెక్చరర్లూ కూడా తిరుగుతున్నారా..?

కోటీ;— ఎవరికోసరం! దేముడాంటూ తిరుగుతున్నారు...

పుర;— లోగడ మనము గుడ్డలకోటాలు యెక్కువగా యెవరెవరికిప్పించామో గుర్తుతెచ్చుకోవోయ్ కోటీశం!

కోటి;— ఎందుకూ.. ?

పుర;— పాంటిషర్ట్సులతో ప్రచారమును చేయమని చెప్పుటకు.

కోటి;— చిత్తం! ఆలోచించుకొనిమరీ చెప్పతాను.

పుర;— బాగా లాభాలతో తులతూగుతున్నారు. కాబట్టి సిమెంటు కోటావారికి, ఐరన్ కోటావారికూడా చెప్పండి. మరచి పోయాను మొన్న యుద్యోగ మిప్పించిన యుగ్రహారీకని వొదలబోకుము సుమా! వాటితో మనకు చాలా అవసరమైన పనులున్నవి.

కోటి;— చిత్తం! మన కంట్రాక్టరులు దొప్పలపూడి సర్వయ్యా దోనెపూడి మునలయ్యగారలు తగిన బందోబస్తుకు జనసముదాయమును పంపుతామనినారు.

పుర;— ఓహో! లేమిటి? సానవలన తెగబలిసిపోయిన ప్రతివారూ సహాయ పడవలసినదియే! గనుక జాగ్రత్తగా చూసుకోండి.... ఓడిపోతే మీ మొరాలకించే వారుండరు. ఈసారికూడా యెంత ప్రయత్నమైపోయిననూ సరిహే భరియించి విజయమును సాధించి తీరవలయును, అహామీషీగా వ్యవహరిస్తె యెందుకు కొరగాకుండా పోతాము...

కోటీ;— వెధవదబ్బు పోతేనేమండీ! గెలిస్తే చాలును కాని మూడు రోజులలోను తైదువ డబ్బును గణించి పారవేయలేమూ...?

ధను:— డబ్బుముఖము చూసుకొంటే మునుముందు ముఖముఖాలు చూసుకోలేము.

నాగే;— జాంకేవ్ అడిగినంత వోటర్లకు యెదమచేతిలో బలాదూర్ తీసివేసి మరీ గెలుచుకుంటాము...

కోటీ:— ఇప్పటికి దాదాపు లక్షరూపాయలయినాయి...

పుర;— ఇంకా సదిలక్షలు కావాలసున్నా వెనుకాడను సుమా...?

ధను— అటువంటి ఙతులు మనకు జమా ఖర్చూ కూడా లేదు. ఈచేత ఖర్చు రాస్తామూ, అచేత జమ కట్టుకొంటాను...

నాగే:— ఒకరోజు దోచిపెడతామూ ప్రతిరోజూ పూడ్చివేస్తారు...

పుర;— మనతో పోటీచేసి ప్రకాశుగారు గెలుస్తాడంటావా...?

కోటీ:— వాడిముఖం వాడిమోరా! వాడేమిగెలుస్తాడు స్వామీ! దబ్బునీళ్ళకి తేలేచేయని పెద్దనాగన్నలంతా గెలిస్తే ఇక మనమంతా యెందుకూ...?

ధను:— రాజ్యలక్ష్మి దరిద్రుణ్ణి వరిస్తుందా! దానికిమాత్రం బుద్ధి లేదూ...?

నాగే:— కుచేలులే గెలుస్తారో కుబేరులే గెలుస్తారో యీ దెబ్బలో కాని తేలిపోదు...

పుర;— మంచిది. ఎలక్షను యాఫీసరుగారెవరో విచారించారా

కోటీ:— చిత్రం! మనకనుకూలురే...

ధను:— ధనముచూపితే మనకంతా అనుకూలురే...

పుర:— అవసరమైతే వారుకూడా మనకు తోడుపడాలెనుసుమా? వారికికూడా ధనకాంక్షవుంటే తీర్చుదాము.

నాగే;— స్త్రీకాంక్షవుంటే రంభను సాయపడమందాం

ధను:— ఉంటే ఊర్వశీమేనకలను స్త్రీగా గెలుపుదాము...

పుర:— అన్నిటికీ సిద్ధపడదాము. లేకపోతే మనము సుపదవులను బడయలేము, వారుకానీ మనముగానీ మనవారసులుకానీ, మన

తొత్తుబసి తొత్తులుగా నీ యీ యెన్నికల విషయములలో న్యాయవిరుద్ధమని చూడరాదు. ధర్మవిరుద్ధమనితర్కింపరాదు. చట్టవిరుద్ధమని చతికిలపడరాదు. మాన దురభిమానములను లెక్కింపరాదు. చుట్టరికతను చూపరాదు. చేతనైనవరకు వారితో గారడిచేయుమనియే నుడువవలయును. వీలుపడినవరకు యింద్రజాల మహేంద్రజాల కనికట్టువిద్యలను జూపి దాహ మును గొనుమనియే నుడువవలయును. అవసరమయినచో మారీచమయి రావణావతారాదులను తాల్చవలయుననుచు. ఒక్కదెబ్బతో జీవితమునకు సరిపడగల ధనము లభింప గల దని తెలియపలుకుచు. తమకు యేలోటుపాటులూ కలుగనీయ మనుచు గాకపోతే కిరగతమయిన యధికారాదులను సామా న్యముగా వదలుదామా! ఏకఛత్రముగా దశాబ్దాలనుంచీ యేలుబడిలో నున్న పురపాలనాధికారానికి హస్తోదకా లిస్తామా...?...

కోటీ:— మా వ్యాపారస్తులంతా తిలోదకాలిస్తామా...?...

ధను:— అధికార బధిరాంధకారులంతా ధర్మోదకాలిడుస్తారా.?

పుర:— ప్రాణమున్నంతవరకు నేనలంకరించిన మదీయ పీఠమును ప్రకాశునివంటి యధమాధములను తాకనిస్తానా.,.

కోటీ;— ఔను స్వామీ...?! వస్తూన్న సిరిప్రవాహానికి అనకట్టలను కట్టనిస్తామా...?

ధను:— అధికారవర్గమునకు నూర్పుతీసుకొని రానిస్తామా!

పుర:— ఒకవైపు ఓటర్లకు సేవచేస్తామని బోధిస్తూ మరియొకవైపున కుంగతీయవలసినది ...

కోటీ;— ఒక చేతితో కూడుగుడ్డ లివిగోని పంపుతూ మరియొక చేతి బీదల నోళ్లలకు చిక్కాలను బిగిస్తూ కూలిపోని సువర్ణ మయ జయస్తంభాలను యెత్తాలిసినదియే

ధను:— గృహము లివిగోసంటూ కారాగృహమున త్రోసి పేదలను దహనము చేయాలసినదియే

పుర:— పదండి సామదానభేద చతురోపాయములచే కార్యమును సాధించండి. అవసరమయితే చాకులనూ బాకులనూ దూయండి...

కోటీ:— జైపురపాలకునకూ జై...

ధను:— జై కోటీశులకూ జై (తెరవాలును)

# 8

[ఋషి వేషములో వీధి వాకిలి లోనకు ధనుంజయుడు ప్రవేసించి] మాతా!

సీ॥ కలిక్కైన కత్తిని । ఖడ్గతిక్కన శూరుఁ
డేమూల దాచి తా । నేగినాడు
ఇరుగని యీాటేలే । యింటిలో తిమ్మరుసు
దాచి జేయనుచు తా । తరలి నాడు
పదునైన బాకును । పలనాటి బాలుండు
యే పెట్టెలో నుంచి । యేగినాడు
మొక్కవోపని కత్తు । లక్కన్న మాదన్న
లెందెందు దాచి వా । రేగినారు.
తే॥ త్రుప్పుపట్టని శూలంబు । త్రిప్పి త్రిప్పి
దేవరాయలుగారలీ । దేశమందు
దాచుకొన్న కుండగ్గొని । తరలినాడొ
తెలుపుమమ్మతో ననుగన్న । తెలుగు తల్లి!

ఉంటే యీాయవమ్మా! ప్రజా ద్రోహులను పరిమార్చుస్తాను.

నాగే:— ధనుంజయుడూ! భాగస్వామికూడా వున్నాడు.

ధనుం;— సోదరా! అపర పరశురామావ తారమును తాల్పవలసిన తరుణ మాసన్నమైనది.

నాగే:— భారత దేశములో ద్రోణాచార్యుల వారి ప్రతిభ గతించిపోలేదు. మనలో ప్రతిఫలింప గలదు. గనుక భయము లేదు. ప్రకాశకేసరీ శాంతిసమ్మోహనాస్త్రానికి బద్ధులమై పోవుటచే నిద్దురబోవుచున్నాము. లేక పోతేనా నెత్తుటికాలువలు పారిపోయేవి.

ధనుం:— ఎంత శాంత వహించున్నామో ద్రోహులు అంత అశాంతమును కలుగజేయుచున్నారు సోదరా! నేటి యీ బహిరంగ సభను విచ్ఛిన్నము చేయాలనని కోటీశునిపరివార మంతా యేకమై వొస్తున్నారు. చూచావా...

నాగేం:— చూచాను మహాత్మా; ఒక్క కోటీశుని పరివారమే కాదు సప్తలోకములవారు యేకమై వచ్చినప్పటికి నీ ప్రతిఘటించుటకు సిద్ధమయియే యున్నాను.

ధనుం:— మనము ఋషిసాంప్రదాయులమనీ, శుష్కప వచనాలు పలుకుతూ ముక్కుమూసుకొని కూరుచుండరాదు. తరుణమొచ్చినప్పుడు భార్గవరామునివలె నరరూపప్రజాద్రోహ రాక్షసులతో పోరాడి తీరవలసినదియే. ప్రతిఘటించి తీరవలసినదియే. వివిధోపాయములతో దేశవిద్రోహులను మారణహోమమున వ్రేల్చితీరవలసినదియే. ఖడ్గతిక్కన లేనిలోపమును తీర్పవలసినదియే, బోసుబాబు చూపిపోయిన త్రాతపథమున నడిచితీరవలసినదియే, అజాగరూకులమై మెలగితే మనపూజ్య బాపూజీని కబళించిన యటుల ప్రకాశునికూడా కబళింపగలరు గనుక రౌడీమూకలను చించి చెండాడుటకు పదా! జై వీర సావర్కారుకు జై. జై వీరబోసుబాబుకు జై. జై అల్లూరి సీతా రామరాజుకు జై. జై శివాజీ మహారాజుకుజై. ప్రకాశబాబుకుజై. పండిత నెహ్రూకి జై. విజయవాడ కనకదుర్గకు జై. (అనుచూ జయ జయధ్వానములతో)

(తెర వ్రాలును.)

## 9

[సాయంసమయమున త్రివర్ణపతాకాలతో ప్రకాశబాబు! భాస్కరం, కళ్యాణి వగయిరాలు ప్రజలకు ప్రబోధింపనేతెంతురు.]

ప్రకా;— సోదర సోదరీమణులారా! నేటి మన భారత దేశవాసుల విషాద భరిత శాంతిరహిత ఘట్టాలను గురించి యతిముక్తసరిగా యుపన్యసింప నున్నాను. గనుక యనుగ్రహింపుడని వేడుకొనుచున్నాను.

ఎల్లరు:—(జేజేలూ, కరతాళధ్వనులూ)

ప్రకా:—మహాత్మా గాంధీజీవంటి త్యాగశీలు రుదయించిన వేదభూమిపై, నెహ్రూపండితుని వంటి సుహృదయులుదయించిన భారతభూమిపై, వల్లభాయి పటేలులాగంటి యసాధారణ ప్రజ్ఞాదురంధరులుదయించిన దివ్యభూమిపై, నేతాజీవంటి మహావీరులవతరించిన విమలభూమిపై, రమణమహర్షిలాగంటి మహనీయపురుషులు విరాజిల్లిన రత్నభూమిపై, స్వార్థస్వాములుదయించి పలుచబడిన మనరక్తమును గ్రోలుచున్నారు. చిక్కిపోయిన కండరములను కదపుచున్నారు. మహాజనులారా! ఇంకా సహింపగలుగుతావా! బీదలరక్తముచే యధికారపీఠాలను కడుగుతూంటే యింకా స్వాగతాలిస్తామా! మన కఫాలభాగమును తీసిధనికవర్గము మేడలను కడుతుంటే జేజేలు సమర్పిస్తామా! మన బొమికలను యేరి వివిధాధికారులు క్లబ్బులను కడుతూంటే ధన్యవాదాలిస్తామా! ఈయము! ఈయలేము కూడా! హృదయము కలిగిన ప్రతిమానవుడూ యపరిమిత సహనముతో యెదురుతిరిగి పోరాడవలసినదియే. శ్రమపడుతూన్న ప్రతిసజ్జనుడూ శాంతిప్రతిష్టాపనార్థము సర్వస్వమును ధారపోయవలసినదియే వారిబారినుండి తొలగి సుఖియింప వలయునను కొంటే రేపురానున్న అన్నిఎన్నికలలో సరియైన

నాయకులను యెన్నుకొనవలయును. స్వల్పధనమున కాసించి వోటులను చేయరాదు, ఆరాజకమునుంచి దేశమును కాపాడ వలయునఁయుంటే యేకోన్ముఖులము కావలయును. మనమెల్ల రమూ దీక్షానిబద్ధులమై యేనాడు సర్వమానవ సౌభాతృత్వ మునకై కృషిచేయజాల గలుగుతామో ఆనాడే నూతనశకము ప్రారంభమై శాంతి సౌభాగ్యాలను ప్రసాదించునని మనవి చేయుచూ విరమిస్తున్నాను. ఇక మనకల్యాణి ప్రసంగింపగలదు గనుక యవధరింపండి.

ఎల్లరు:— (జేజేలు కరతాళధ్వనులు)

కల్యాణి:— సోదర సోదరీమణులారా! దేశములో యెన్ని యరాజక చిన్నెలు మొలకలెత్తినవో! ఎన్నెన్నివిధాల బాధించినవో ప్రాయశ్చిత్తత చేసుకొనకపోతే యవి యింకెన్నెన్ని విధాల బాధింపనున్నవో మీరు సాంగోపాంగముగా ప్రకాశరావు వివరించియేయున్నాడు గనుక యంతకన్నా ముఖ్యముగా నేను వివరింపబోయేదేమంటే స్వలాభాపేక్షాపరులకే యీనాడు మనము వోటుచేస్తే యిక మనదుస్థితి వర్ణనాతీతము గనుక పారజూచి సరియగు నాయకునకే మనము వోటు చేయువల యును. నూతనప్రభుత్వస్థాపనకు వేయివిధముల తోడు పడవల యును. గనుక పేదవారూ, వసతులు లేనివారూ, బాధపడు వారూ, కడకువున్నవారు లేనివారుకూడా మాకు గౌరవ పూర్వకముగా విలువగల తమ వోటులను దయచేసి బాధల నుండి ప్రజలను విముక్తి పరుపుమని ప్రార్థిస్తున్నాను. (భయో త్పాతముతో) అమ్మయ్యో! కల్లోలము మహాకల్లోలము. (తొం లోకలకలము.)

భాస్క:— (చూచి) తప్పుకోనండిబాబూ! ఆ విపరీత కల్లోల లాగి చుట్టు ముట్టుకొనకమునుపే తమరంతా జాగరతతో తప్పు కొనండి. మేము కాచుకొంటాము.

కళ్యా:— మన ఋషిపుంగవులు క్రితమనుడివినారు.

ప్రకా:— అవిగో యీటెలూ. బల్లెములు, తీసుకొనివస్తున్నారు.
కళ్యా:— బాకులు, చాకులూ విసరుచున్నారు.
భాస్క:— మనమే మిగిలాము, ప్రజలంతా యెక్కడివారక్కడ దూరి తలుపులు బిగించుకొనుచున్నారు.
కళ్యా:— చంపినాసరియే నేనుమాత్రము పారిపోను,
భాస్క:— అనుభవించాలసిన యోగముంటే యెక్కడికిపోయినా తప్పదు.
ప్రకా:— ఆ హంతకు లెవరైయుందురూ.?
భాస్క:— కోటీశుని పరివారము.
ప్రకా:— మనమేమి కీడుచేసితిమిూ.?
కళ్యా:— వారిని పూనిన ధనపిశాచే కీడును చేయమనుచున్నది. రౌడీ కోరులకు యెవరు చెప్పగలుగుతారూ.?
ప్రకా:— వారిధాకకు నిలువలేక నేకాబోలును పోలీసువారుకూడా యంతర్ధానమయినారు.
భాస్క:— ముడుపుల వారికైతే వినియోగపడతాడు కాని వారు మనకు వినియోగపడతారా?

శర్మా:— ఆ ప్రతిఘటించున దెవరు ?

ప్రకా:— ఇంకా యెవరున్నారు ? మనఋషిపుంగవులే వారి ధైర్య సాహసము లేమని నుడువవలయును. వహ్వా !

ఉ॥ ద్రోణగురుండొ గాక యల । దోర్బలశాలి గదాధరుండొ, న
త్ప్రాణుల నేలగా తలచు । భార్గవ రాముడొ. భీష్ముడో యనర్
శ్రేణుల చీల్చి ఛండుటకు । చేరుచునుండె ఋషీశ్వరుండు, వో
మానవశ్రేష్టులార, యను । మానము లేదిక గాంచు డీతరిన్

భాస్క:—అపరచాణిక్యునివలె కత్తిత్రిప్పుచూ యా మహాసీయుడు రౌడీమూకను పారదోలుతూంటె మరియొక దిక్కునుంచి మరియొక ఋషిపుంగవుడు కఱ్ఱసాధనలో ఢీకొనుచున్నాడు. వారి ప్రళయ రుద్రావతారమును చూచావా ప్రకాశ్!

ప్రకాశ:—అసమానశక్తిసంపన్నుడు గాని సామాన్యుడు కాడుసుమా! ఈనాడు.

సీ॥ మంత్రితిమ్మరుసుయే। మనియున్న యీఋషి
పాదాలపైబడి। ప్రణుతియనడె
చాణిక్యుడీనాడు। చనిపోవకున్నచో
సాష్టాంగపడినమ। స్కారమనడె
ఖడ్గతిక్కనగారు। కదలిపోకున్నచో
తనచేతిఖడ్గమా। ఘనునకియడె
అలశివాజీవిభుం। డాయువుతోనున్న
బిరుదునువిడిమహా। బడియపడడె

తే॥ గీ॥ ధరసుభాష్చంద్రబోసు గా। రరసియున్న
గురుసమానులుయని సమా। దరణగనడె
భారతీయుల పుణ్యాపరి। పాకమునను
జన్మమెత్తిరి ఋషులుప్ర। భండులగుచు.

ప్రకా:—విద్యుద్దీపాలుకూడా ఆర్పివేయబడినాయి...

భాను:—నేనుకూడాపోయి వారికి తోడుపడుతాను.,.

కళ్యా:—నిరాయుధులము. యేవిధముగా పోరజాల కలుగుతాము.

ప్రకా:—నిరపరాధులకు భయము లేదు, నిర్భీతితో యించుక గాంధీజీ నామస్మరణ చేయుండి.

భాస్క:—ఇక ప్రయోజనము లేదు. దాపునకేచేరినారు.

ప్రకా:—వీపుకుబాకు దూసుకొని పోయినది. (అని తూలిపడుతూ) హా గాంధీదేవా! ఎక్కడున్నావు తండ్రీ! నిరపరాధులను బాధిస్తుంటే పోలీసువారికైనా కనికరము గలుగకూడదూ! హాబాధ! రక్తము. హారామా!

భాస్క:—(బాకునుపీకుతూ) హా! దేశోద్ధారకా! నిష్కారణముగా క్రూరులకెరియైపోతావా...?..

కల్యా:— ఓ ప్రశాంత హృదయా! నాతో పలుకవా! ప్రభూ! హా! దారుణము! మహాదారుణము. ఈ దారుణకృత్యమును చూడలేము. చూచి సహింపలేము. ఓమహాజనులారా! క్రూరకర్ములు, ప్రజాద్రోహులు, మననాయకుని యేరకముగా మారణహోమ ధేనువునుగా జేయుచూచినారో కన్నులార వీక్షించితిరా ఇంతటి దేశసేవకుని, ఇటువంటి పవిత్రభారతీయుని. ఇటువంటి శాంతహృదయుని, పరమవిజ్ఞాన సంపన్నుని, అమేయప్రభావ గుణాకరుని నిర్దేతుకముగా నేలపాలుచేసిన కుమతులు మిగతా నాయకులను మాత్రము హాయిగావిహరింప నీయజాలగలుగుతారా! దేశములో న్యాయమేవుంటే! అధికారులలో అలుసు యే లేకుంటే! పాలకులలో ప్రతిభేవుంటే ఆచరణలో యహింసా సిద్ధాంతమేవుంటే, యీ ఘోరము. యింతటి కులభోపాయముగా జరుగగలదా! లేదు న్యాయము లేదు. న్యాయస్థానమున న్యాయము లేదు. న్యాయాధికారులలో న్యాయము లేదు. మండిమహారణమై పోయినది. ప్రజలలో నీతి లేదు. నీతినిర్మూలమై పోయినది. ధనికులలో ధర్మము లేదు. ధర్మము దగ్ధమైపోయినది. నీతిమాలిన ప్రజానీకానికి మేము నేరస్తులమై పోయాము. దిక్కుమాలిన యీ దేశములో నీ వేలయుద్భవించావు ప్రకాశ్; ఏపాశ్చాత్యదేశములోనైనా నుద్భవించిన నీ కీర్తి చెరగని అక్షరాలతో పెక్కుచోట్ల చెక్కబడియుండునది యేమోకదా! హా! రక్తమయము. చూడలేను...

ధను:—కల్యాణీ; దుండగీంద్రుడు చల్లాచదరై పోయారు. త్వరగా వీరిని ఔషధనిలయానికి గొనిపోదాము లేవండి... (ప్రవేశించి)

నాగే:—ఆలసిస్తే అపాయము. లేవండి..

శాన్త:—కొంచెముకన్నువిప్పి చూచినాడు.

ధను:—ఫరవా లేదు. పదండి....

(తెరప్రాలును)

# 10

[పురపాలనాధికారీ, కోటేశుడు, ధనుంజయుడు, నాగేశం వగయిరాలు కూర్చొనియుండగా తెర లేచును.]

పుర:— వెధవనాగన్నలకు తిక్క వొదిలుండాలెను, లేకపోతె ధని కలోకం మణాయిస్తుందా! బహిరంగసభలు యిక చేస్తారులే.

ధనుం:— బుద్ధిలేక యింకా చేస్తారా!

నాగే:— చేస్తే తుపాకీని కాల్చొద్దూ.

పుర:— దెబ్బలు తగిలినవా?

కోటీ;— అరువుగానే తగిలినాయి.

పుర:— ఎవరికి తగిలినాయో.

నాగే:— తమకూతునకు తప్ప మిగతా వారికి చాలామందికి తగిలినాయి.

పుర:— ఇంకా తగలాలసింది.

కోటీ:— అప్పుడే యేమైనదీ? ఆవగింజలో అరభాగముకా లేదు.

ధను:— ఈ యెన్నికలు పూర్తిఅయ్యేలోపల యెన్ని పుట్టెలు రామకీర్తనలు పాడాలసున్నదో!

పుర:— ప్రకాశుగాడు బ్రతుకుతాడా.?

కోటీ:— నమ్మకము లేదు.

ధను;— వాయి గమ్మి తేమాత్రం దక్కడు.

పుర:— వాడుపోతే నీపీడా నాపీడా వూరుపీడా: దేశం పీడకూడా వదలిపోతుంది. శనిగొట్టుపీనుగ చెబితే విన్నాడా! బాగుపడ తలచినవాడైతే నలుగురితోపాటు నడువకూడదూ? ఇంతకూ వాడిరాతా వాడిగీతా ఆ రకంగా రాసిపెట్టివుంటే నామాటలు యెందుకింటాడోయ్. పైగా తను పుట్టిందీ కాంగ్రెసులోనే మనము పుట్టిందీ కాంగ్రెసులోనేకదా! ఎవరు తింటేనేమీ ఎవరు తినకపోతేనేమీ చూచీచూడనట్లు లోకంతోపాటు తనుకూడా వూరుకోకూడదూ మనకన్నా వాడికి రెండుకొమ్ము

లున్నాయా ? కొమ్ములున్న యధికారులే నంజుతూంటే కొనకిస్కాగొట్టము తేవేయని యిక తక్కినవారిపేరు పూరులెత్తటం తప్పుకాదూ ? ముక్కనత్తువ లేని బక్కకొక్కులంతా నెత్తికెక్క చూస్తూంటే తన్నాలసిందేలే. పాపమంటే దోషమొస్తుంది. కాని వాడిని పక్కతట్లిరగ తన్నినమొనగాళ్ళు నా కూతురు కుమ్మరామునుకూడా మెడపూస లిరుగతన్నాలసింది. ఒదిలేశారేయోయ్! ఇంతకూ కారకులెవరో నాకు బోధపడనేలేదు. మీకేమైనా బోధపడిందా ?

కోటి:— ఇంకెవరూ ? అన్నిటికీ పాపాల భైరవుడు నీడున్నాడుగా !

పుర:— నీవే నన్నమాట.

కోటి:— ఇంకొకడికి దమ్మున్నదా! నేనే చేయించాను.

ధను:— కడుపులో పుండితే వూరుకుంటాడా..?

పుర:—ఓరీవృద్ధండుడా! ఎంతపనిచేయించావోయ్! నీవుసామాన్యుడవు కాదుసుమా! భేష్ నీవంటివాడు నాకు కుడిభుజముగా నిలవాలసిందే. చేయించావా లేక నీవేచేశావా?..

కోటి:—పదులుపాతికలిచ్చి పనిపాటలు చేయని సోమరిపోతులచేత చేయించా! మంచిదే నంటావా?

ధను:—మనలాంటివారికి చాలామంచిది.

కోటి:—ఋషులురాకపోతే ఇంకా నుగ్గునూచ చేశేవారేనుట.

పుర:—ఆ ఋషు లెవరోయ్!

కోటి:—నాకునూ తెలియదు కాని వారిశక్తి యద్వితీయమనుట.

ధను:—ఋషులుయుద్ధంచేస్తారా?

నాగే:—మొత్తంమీద మాయగానేవున్నది.

పుర:—అదిసరేనోయ్ నాగలు రిపోర్టుగిపోర్టు లేమైనాచేశారా?

కోటి:— నూ చేసేవుంటారు. ఎందుకైనా మంచిది. దయచేసి చేతిలోపాగనుక మనమండలాధిపతి గారికి చిన్నచీటీముక్కనైనా వ్రాసిపంపిస్తె మంచిది.

పుర:—లంచములోసహా పంపిస్తే బాగుంటుందని నాయభిప్రాయము.

కోటి—చిత్తం! ఈ నాలుగు వేలతో సరిపెట్టండి....

పుర:—ఇది పెద్ద దొమ్మీ వ్యవహారములాగున్నది. గనుక ఈనాలుగు వేలతో గట్టెక్కుతామనే విశ్వాసంనాకు లేదోయ్ కోటీశం!

కోటి:—అంతగాచాలకపోతే వెనకాముందుగా సర్దుతామని వ్రవహరించండి.

పుర:—అచ్ఛా ఆమాత్రం ప్రూంతమిస్తే సందేహిస్తానా?

కోటి:—చిత్తం.

పుర:—(చీటీని వ్రాసి) ఏమోయ్ ధనుంజయా!

ధను:—ఏమి శెలవు.

పుర:—ధనముతో సహా యీచీటీముక్కను మనమండలాధిపతిగారికి అందచేయవలెను. చేస్తావా!

ధను:—అలవాటేగాఅంకులో నేనంత్రేఆయునకు మహా ప్రేమకూడాను.

కోటి:—జాగ్రత్త! ప్రజలకంటపడితే ప్రాణకంటకమై పోతుంది.

ధను;—ఫరవాలేదు. ఎవరి కందజేయాలనో వారికే అందిస్తాను. (అని నిష్క్రమించును)

పుర:—నాగేశం! ఇక మేముకూడా పోతున్నాము. వోటర్లకీయవలసిన ధనమును గైకొని యిక నీవుకూడా పోయిరా.

నాగే:—(పుచ్చుకొనుచు) చిత్తం!

పుర:—వెనుకాముందు పారచూడవాకుము సుమా అడిగిన వారికీ అడగనివారికికూడా తృప్తికరముగానే ముట్టచెప్పుము. ఏమంటే ఇది మన యింట్లోసొమ్ముగాదుగదా! విరివిగా మనకొచ్చేదంతా పాతికవున్నాన్ని గనుక తిరిగిమనముకూడా కాస్తాకూస్తో యీ రకంగా ప్రజలకే వినియోగపరుద్దాము వాళ్ళుపదులుపాతికలు కోరుతారుగనుకనేగా మనము తరువాత వందలువేలు కోరుతాము. లేకపోతే ఎందుకు కోరతాము. ఇదంతా ఒకచిత్ర నాటకము; లేపోయిరా!

నాగే:—చిత్తం; (తెరవ్రాలును)

# 11

[ప్రకాశంగారు మెత్తనిపరుపైపరుండియుందురు. భాస్కరం కట్లు కడుతూవుంటాడు కళ్యాణి విసనకఱ్ఱతో విసరుతూ]

సీ॥ పలుసార్లు ప్రజలతో । పలుకాడకున్నచో
లంచకోరులు పొంచి । త్రుంచిపోరె
మనసార మహిమీద । మసలకయున్నచో
దోపిడి వ్యాపార్లు । దోచుకోనరె
కనికరమ్మున మీరు । కనుగొనకున్నచో
జాతీయ వృత్తులు । జారిపోవె
ఎన్నిక కీనాడు । యెడమైనచో నీవు
బీదల గుండెలు । వ్రీలిపోవె
గాంధిబాబయ్యవలె నీవు । కదలి తేని
క్రొవ్వియున్నట్టి శత్రువుల్ । నవ్విపోరె
తెలుగుదేశానికే నీవు । వెలితిపడిన
దానవాత్ముల ధాటికి । తాళగలమె

దేశభక్త కొండా వేంకటప్పయ్య పంతులుగారిని గోలుపోయిన తెలుగు జనాళికి మీరు కూడా వెలితిపడితే నిభాయింపగలమా ప్రకాశ్.

ప్రకా:— కళ్యాణీ! కొంచెందానికింత విచారమెందుకూ.?
కళ్యా:— ఒక మహానాయకుడు భాధతో కుమిలిపోతున్నప్పుడు నేనే కాదు లోకమే విచారసాగరమున మునిగిపోతుంది.
ప్రకా:— కళ్యాణీ! నాకు బాధ లేదు. ప్రాణభయము కూడా లేదు. దైవము నాకు నిండునూరాయువునే ప్రసాదించినాడు...
కళ్యా:— ఎలక్షను దాపునకొచ్చింది.
ప్రకా:— అప్పటికి తేరుకొనలేకపోతానా? అదియునూగాక నేను లేని కొఱంతను నాయనా భాస్కరం తీర్చలేడూ. అన్నిటికీ

సమర్థులు మన ఋషిపుంగవులే కలరు. అగుపడని సేవచేయు చున్నారు. మనమూ మన బీదజనులమూ వారికి చాలా ఋణ పడిపోయాము. ఈ జన్మమునసే కాదు వేయిజన్మలకైనా వారి ఋణమును తీర్చుకొనలేము.

భాస్క:—నిజముగా వారు లేకపోతే వొక్కరము కూడా దక్కని వారమే

కళ్యా:— మనజనులు వారిని గౌరవిస్తే యింకా యెంతో సేవజేయ జాల గలుగుతారు...

ధనుం:— (ఋషి వేషముతో ప్రవేసించి) ప్రకాశ్.

నాగే:— (డిటో వేషముతో ప్రవేసించి) భాస్కరం.

కళ్యా:— మాటలలోనే దయచేస్తున్నారు.

భాస్క:— నమస్తే మీకునూ రేండ్లాయుర్దాయువు. దయచేయుండి.

ప్రకా:— ఋషిపుంగవులారా! మీరు బీదజనానుకూల ధర్మోవ చాలను ధరియించుకొని సంఘులకు సార్థకపరిచారు.

ధనుం;— తమదయవలననే విధ్యుక్త ధర్మమును కొనసాగింప గలి గాము.

నాగే:— మహోపకారులు మీరు మమ్మునతి యింపరాదు.

ధను;— ఇప్పుడు తమ దేహస్థితిని తెలుసుకొని వెడలుట కరుదెం చాము, మనవిచేస్తారా...?

ప్రకా;— ప్రాణభయము లేదుగాని కొలది రోజులు బాధపడక తీరి నది కాదు

నాగే:— మీరు ధైర్యోత్సాహములతో పలుకుతున్నప్పటికి యింకా మాలో దయావేదన పోలేదు.

ప్రకా;— ఎందుకూ. ?

నాగే:— కర్ణుకులేని భారత మైపోతుందేమో నని.

ప్రకా:— మీ కాసందేహముండకూడదు. ఏమంటే మన పూజ్యబా పూజీ మనకు స్వాతంత్ర్య మీయకుండా మనలను విడి పోయారా. ? నేనుమాత్రి మాయన సందేశాను సారముగా రానున్న యెన్నికలలో విజయమును సాధించి గ్రామపంచా

యితీ విధాన ప్రధాన ధర్మాదులను ప్రతిష్ఠింపకయే పోతానా ఫరవా లేదు. కార్యక్రమములో వినీనులైపోండి.

ధనుం;— మరచితిని. ఈచీటిముక్కను తిలకింపండి.

ప్రకా.— చదివితే అంతావింటాము.

ధను:— ఇది మండలాధి పతిగారికి వ్రాసిన చీటిగనుక చదువుతు న్నాను వినండి.

కల్యా:— చదవండి...

ధను;— ఏలినవారికి ముదువుతోసహా యంపుతున్నాను. గ్రహించి ప్రకాశం వగైరా ప్రముఖులు మాపై మోపనున్న దారుణ దొమ్మి కేసును కొట్టివేయునట్లు చేయుడని నా మనవి. ఎన్ని కల హడావుడిలో పడియుండుటచే తమరిని కలుసుకొన జాలక పోయాను. ముడుపుచాలనిచో తరువాత వసూలు చేయ గలను. ఇట్లు,

ము ర హా రి రా వు.

భాస్క:—హరి! హరీ; నూటికి మూడువంతు లధికారులు యీరక ముగా లంచగొండితనము చేతనే దారుణ ప్రజా విప్లవాంబు ధులు పొర్లునేమోయను భయము.

ప్రకా;— దేశాధికారులే యీరకముగా వ్యవహరిస్తే సంస్కర్తలు కోజాల గలుగుతుందా. ?

కల్యా;— పాలకవర్గ సముదాయములో యీ రకమయిన తెగులు తగులుకొన బట్టియే పరసంస్థలు తలలెత్తజాల గలుగుతున్నవి.

ధను:— గనుక మనపాలకులకు మనవిచేసుకొందాము. పదండి.

నాగే:— మాయీ కాంగ్రెసు వాలావారికే యీ సారివోటులిస్తే ఇంకామెన్నో ప్రాణాలను నిలువున తీస్తారని దాఖలాపూర్వ కముగా ప్రచారమును కొనసాగించుదాము కదలండి...

ప్రకా:— అన్ని యెన్నికలలో యీసారి నిజమైన ప్రజాసేవకులను, నిజమైన కళాసేవకులను, నిజమైన భాషాసేవకులను యెన్ను

కొని ప్రజానుకూల మహోత్తమసుస్థిర సామ్రాజ్యమును స్థాపించుదాము కదలండి.

భాస్క:— దేశ మఱమ్మత్తు చేయడానికి పాడుతూ పోలింగుదరికి పోదాము పదండి,

ఎల్లరు:— జై ప్రకాశానికీ జై. కల్యాణికీ జై.

(తెరవ్రాలును.)

## 12

(పురపాలనాధికారి, మండలాధిపతి, కోటీశ్వరుడూ, ధనుంజయుడు నాగేశంగారలు నిరుత్సాహపూరిత తేజోవిహీనులై కూర్చొని యుండగా తెర లేచును.)

పుర:— హరి! హరీ! అన్ని యెన్నికలలో మనమే వోడిపోయాము.

ధను:— లంచాలయుగం మారిపోయింది,

నాగే:— దోపిడీశకం పోలేలుగాయని పలాయనమై పోయింది,

మండ:— శివ! శివ! ఎంతలో యెంతమార్పొచ్చిందీ రేపురానున్నది తెలియదుకదా..? ప్రభుత్వమువారి పరమైపోయింది.

కోటీ:— అన్నివిధాలా సుంతీయైపోయాము.

పుర:— చిన్న కొక్కులంతా దగాచేశారు.

మండ:— లేకపోతే యెందుకోడిపోతాము.

ధను:— నేత్రాలు నెత్తికిరాకూడదంటే విన్నారా!

పుర:— మీా మాటలలో యింత తూకముంటుందని యనుకోలేదోయ్!

నాగే:— దుక్కిని సరీగా దున్నకోకపోతే సరియైన పంట పండుతుందా! పైగా గడ్డి బలిసిపోతుంది. గనుకనే ప్రజలంతా యేకమై కలుపుతీయడానికి పూనుకొనినారు. మంచి యొక్క-

లను యెందుకు పీకుతారూ.? మంచివారిని యెందుకు తీసే స్తారు. నెహ్రూ మహానాయకుని యెవరైనా కదలింపజాల గలుగుతారా..? స్వామీ యిదంతా మనము చేసుకొనిన మహాపరాధమే.

కోటీ:— అంబరచుంబిత మేడలలో గుంభనగా కూరుచున్న మా వ్యాపార సహపాఠులంతా సొమ్మసిలిపోతారు కామోలెను. ఇక సేదతీర్చేది యెట్లా!

మండ:— ఇకనాకూ నావారసులకూ నక్క తెగులురోగం తగిలినట్లే

ధను:— ఇప్పటికైనా పదవీవ్యామోహం తమకు వదలిందా. ?

కోటీ:— కావాలనంటే మాత్రం యిచ్చేదెవరూ?

నాగే:— పాలనాధికారం వారి పరమైపోయాక లంచగొండులను నిలువనిస్తారా.?

ధను;— ఇక దోపిడీ వ్యాపారకులను దోచుకోనిస్తారా.

నాగే:— నేరస్తులను మన్నిస్తారా? ఎందుకు మన్నిస్తారూ? నేరము లను చేసిన ప్రతి యుద్యోగస్తునీ శిక్షిస్తారు లంచములనుగొనిన ప్రతి యధికారినీతుపాకీనకాలిపిస్తారు. సహిస్తారా? అప్పుడే వేతనారహిత గూఢచారులను వీధివీధికీ నియోగించారుట, గ్రామగ్రామానికి బహు జనహిత మహాత్ములగు సభ్యులను నలుగురను యెన్నికొనినారుట.

పుర:— ఎందుకూ....?

ధన:— లంచముల వలన బాగుపడిన యుద్యోగస్తులను విచారించు టకు.

నాగే:— దోపిడీవ్యాపారకులను విచారించుటకు కూడా.

ధను:— మునుముందు ప్రతినేరస్తుని ఆయా గ్రామ పంచాయితీ సభ్యులచేతనే విచారింపబడ గలవుట.

నాగే:— గ్రామాలు ఘనీభవింపాలంటే ప్రథమ సూత్రమదియేనుట

ధను:— నిజమైన స్వాతంత్ర్య మనుభవించాలనంటే ముఖ్యమార్గ మదియేనుట,

నాగే:— ఆ విధముగా నూతన రాజ్యాంగ ప్రణాళిక తయారు కాబడినదిట.

ధను:— ఆచరణరూపము దాల్చినది, ఇక విచారిస్తారుట

కోటి:— విచారించి జరిమానాలు విధిస్తారు, అంతేగా

పుర:— అంతగా విధిస్తే యెడమచేతితో పారేస్తాము అలవాటేగా.

మండ:— ఏక్లాసు శిక్ష వేస్తే హాయిగా పాలు పండ్లతో సహా యనుభవిస్తాము. మంచిదేగా...?

ధను:— ఈసారి ఆ వప్పులుండవు స్వామీ! నూతన ప్రజాపరిపాలనా విధాన ప్రణాళికను గమనిస్తే మీరు భయకంపితచిత్తులై పోతారు. ఇప్పుడే యెందుకు తెలియచేయాలెనూ క్రమేపీ అంతా మీరే తెలుసుకుంటారు,

పుర:— అబ్బా! తలవీపనగాయుగా పెద్దగా వాగవాకవోయ్ వారి గూఢచారులు వింటారేమో...?

మండ:— ఆ గూఢచారులే మనకొంప నిలువున తీశారు.

కోటీ:— ఎంత చేశారూ?

ధను:— వారిని యేమిచేసినా పాపము లేదు.

నాగే:— చిక్కితేనా!

ధను;— ఈ గూఢచారులు తలచుకొంటే చిక్కకపోరు మనలోనే వున్నారు.

పుర:— మనలోనే వున్నారా...!

ధను:— ఔనుస్వామీ! ఇక్కడ యీ రకంగానే శ్రీరంగనీతులు పలుకుతారు.

పుర;— అధికారముద్ర దూరమైపోయాక చిక్కితే మాత్రమేమి చేస్తామూ—?-

మండ;— ముఖము వ్రేలాడవేస్తాము...

ధను;— ఋషులకడ లంచాలు గైకొనినారుటగా.

పుర;— ఋషులెన్నడిచ్చారూ...?

మండ;— మధ్యలో యిదియొక నాటకంలేవోయ్!

కోటీ:— అదిగో విజయమును బడసిన పుర ప్రముఖులంతా జయజయ ధ్వానములతో బహిరంగసభ కరుగుతున్నారు.

పుర:— ప్రకాశంకూడానా.?

మండ:— మూలపురుషు డాతడేగా...?

కోటీ:— పాదచారుడై పోతున్నాడే,

ధను:— ఎక్కిపోవడానికి వాహనాలుంటేగా.?

పుర:— నిగర్వచూడామణి ననిపించుకోవలయునని వాడీయేడుపు.

ధను;— జనాధీన పరమోదార ధర్మాధికారులకు గర్వముంటుందా గనుకనే నడచిపోతున్నాడు.

నాగే;— ఋషులు యిక పురుషులై తమ దయవలన చేరుకోనున్నారు.

ధను;— అంటే ప్రచ్ఛన్న వేష భూషణాలను తీసివేసి పోనున్నారు.

నాగే;— పతాకధారిణై కళ్యాణికూడా కదలిపోతున్నది.

పుర:—అందుకేగా అది యింకెందుకు పనికొస్తుంది?

ధను:—కూతురూ అల్లుడూ అంతపైకొచ్చారంటే తమకు మాత్రం సంతోషదాయకం కాదా ధనాత్మా!

నాగే:— కొలది యభిప్రాయ బేధాలున్నా యన్నమాటేగాని వారిదీ మనదీ యేకసిద్ధాంతమేగా యికనైనా యేకమై పోదాము పదండి లేకపో తేపాంచియున్న యితరసంస్థలు ముంచుతాయి.

పుర:—మీరు పోయి రాండోయ్ నాకు చాలాబాధగానున్నది.

మండ;—నాకుకూడా శిరోబాధగానే వున్నది,

కోటీ:—నాకు దాహమగు చున్నది.

పుర:—ఎందుకో ఆవేదనగా వున్నది.

నాగే;—రంభయింటికి చేరితే అన్ని వేదనలూ సమసిపోతవి.

పుర;—ఇక వాగకుండాపోండి.

నాగే;—జై ప్రకాశానికీ జై!

ధను;— జై కళ్యాణికి జై! (తెరప్రాలును)

# 13

[సాయంకాలం బహిరంగప్రదేశమున... ప్రకాశం, భాస్కరం ధనుంజయుడు, నాగేశం కల్యాణీ వగైరా నాయకులు హాజరగుదురు. ప్రార్థనానంతరం]

నాగే;— రత్నగర్భాన నుద్భవించిన దేశాభిమానులారా! నేడు యీ బహిరంగసభకు మీ యెల్లరి తరఫునా అధ్యక్షపీఠ మలంకరింపుడని యీ ప్రకాశుని వేడుకొనుచున్నాను.

భాస్క:— అందుకు నేను ప్రోత్సహిస్తున్నాను.

ధను:— అంగీకరిస్తూ యెల్లరితరఫునా ధన్యవాదాలర్పిస్తున్నాను.

నాగే:— మహిళల తరఫున దివ్యసందేశముల నిడుటకు మన యీ కళ్యాణి వుపాధ్యక్షపీఠ మలంకరింపవలయునని కూడా యభిలషిస్తున్నాము.

ప్రకా:— [సభకు నమస్కరించి] దాస్యవిముక్తిని బడసినవో నా భారతీయ సోదర సోదరీమణులారా! ఈసభకు అగ్రాసన నాధిపత్య మలంకరింపమని యేకగ్రీవముగా జేజేలు సమర్పించి నందులకు నేనెంతయో కృతజ్ఞుడను... మరియు నేడే నూతన శకోదయమైనది. అధికారులనూ వ్యాపారకులనూ యావేశించిన పెనుభూతములు యిప్పటికే చాలాభాగము పరారయి పోయినవి. ఎల్లకచ్చేరీలలో ద్రవ్యాభిషేకమును గోరు పీఠములు పవిత్ర నాయకీనాయకుల కొరకు పరితపిస్తున్నవి. బీదల రుధిరవారాసిలో యీదిన మకరకలములు మాయమైనవి. అంగడులలో ఆడిన అభినవ ఆంబష్ఠ కాగ్రేసరులు మూలమూలలకూ జారుకొనుచున్నారు, మనము తయారుచేసిననూతన ప్రజాసామ్య పరిపాలనావిధానమునకు సనాతనులు సంతసించారు. అరుణ పతాకధారులామోదించారు. హిందూమహాసభ వారు యేకీభవించారు. సోషలీజము వారు గమనించారు. కాషాయిచేలములవారు కరుణించారు. సకలవిధ సిద్ధాంతముల

వారూ సమ్మతించారు. వివిధ మతములవారూ, వివిధ కులముల వారూ వినతి పత్రాలను సమర్పించారు. అన్ని తరగతులవారూ యేకోన్ముఖులునై చక్రచిహ్న పతాకానికి నమస్కరించారు. గనుక మనమెల్లరమూ ధన్యులమైపోయాము. ఇక జరుగబోయే పంచాయితీ ప్రభుత్వములోగల లోపములను సంస్కరించి దివ్యసందేశముల నొసంగుడని ప్రార్థిస్తున్నాను. మరియూ, మనము ముఖ్యముగా గమనింపవలసిన యాధిక్యత మరియొకటిగలదు. అదియేదనగా ప్రజయే ప్రభుత్వము. ప్రభుత్వమే ప్రజ. ఎప్పుడూ ప్రజకూ ప్రభుత్వానికీ సన్నిహిత సంబంధ బాంధవ్యాలు విడబడియుండక మిళితమై యుండును. ప్రభుత్వమునకు నొప్పిగలిగినచో ప్రజకుకూడ ఆనొప్పి కలుగుతుంది. ప్రజకు బాధగలిగినచో ప్రభుత్వమునకునూ బాధకలుగుతుంది. గనుక ప్రజకూ ప్రభుత్వానికీ యెడతెగని సన్నిహిత సంబంధముంటుందని గ్రహించి యుచితసలహా లొసంగమని కోరుచున్నాను. ముందుగా నాగేశ్వరరావు గారి దివ్యసందేశాన్ని విననున్నారని మనవి చేయుచూ ప్రారంభోపన్యాసమును విరమిస్తున్నాను.

నాగే:—మహాశయులారా! ప్రభుత్వ పరిపాలకులలో అయోగ్యులై పెక్కుమంది స్వలాభాపరులై ప్రజలను మోసగించి క్రికము లంచములను సంచులకు సంచులు కాజేసినారు గనుక యట్టి పాలకులకు శిక్షవిధించి ముందు ప్రజాక్షేమమును కోరు యధికారులను నియమింపవలసినదిగా కోరుతున్నాను.

ప్రకా.—ఇక ధనుంజయుని దివ్యసందేశమును కూడ వినవలయునని మనవిచేసుకొనుచున్నాను.

ధను:—వ్యాపారస్తులు ధనకాంక్షావివశులై వస్తువులను నిలువజేసి విలువకుమించిన యపరిమిత లాభములకు విక్రయింపుచూ చీకటి వ్యాపారమునకు దోహదమియ్యుచున్నారు. గనుక

యట్టివారిని అరికట్టి శిక్షించి పరిమితి లేనట్టి లాభములు ప్రభుత్వము గైకొనవలయుననియు న్యాయశీలురైన వారికి వ్యాపారార్హత కలుగునట్లుగా చేయమనియూ, మనవి చేయుచున్నాను.

ప్రకా:—భాస్కరంగారు యీ ద్వివిధ సంకట నిర్మూలనో పాయమును గూర్చి మాటలాడుదురని మనవి చేయుచున్నాను.

భాస్క:—ప్రభుత్వము లంచగొండులనూ దోపిడీ వ్యాపారకులనూ గుర్తించియే యున్నది. గనుక యట్టివారి యధిక లాభాములను ప్రభుత్వమునకు జమకట్టి క్షమాపణ కోరుకొనవలసినదను ఉత్తరువును జారీచేయవలయును. అట్లు చెల్లింపక యతిక్రమించి తిరుగువారిని ప్రజాప్రభుత్వద్రోహులుగా నిర్ణయించి వారికి తగు శిక్షలు వేయవలసియున్నదని నా నిశ్చితము.

ప్రకా:—లంచగొండులూ, దోపిడీవ్యాపారకులు చట్టసమ్మతముగా ద్రవ్యమును జమకట్టకున్నచో వారికి యేరకమైన దండనలు వేయవలసియున్నదో గమనించి మన కళ్యాణి గంభీరోపన్యాస మీయనున్నది గనుక సావధానులై వినండి...

కళ్యా:—కళ్యాణమయమగు దేశమున యవతరించిన సోదర సోదరీమణులారా? నా నిర్ణయమును వివరిస్తున్నా వినండి. ప్రస్తుత ప్రభుత్వమువారు విధించు శిక్షావిధానములలో పటుతరము లేదు. గనుక పూర్తిగా మారవలయును. దోపిడీగాండ్ర హృదయము జరిమానాలచే మారబోదు. జైలు వేసిన తమ జాతీయము న పరివర్తన కలుగదు. అనేకూరతర ఖండ శాసనములను వెలికితీయుట ముఖ్యావసరము ప్రజారంజకగనుగు చట్టములనేనాడో మన ఋషులు నిర్మించినారు. అహింసాయుత పాలనావిధానమును మన బాపూజీ వివరించియే పోయినాడు. గాంధీపున రోద్ధారణానుకూల పాలనా విధానమును మన కాంగ్రెసు నేతలు చర్చించియే యుంచినారు గనుక మనము తెలుపవలసినపనిలేదు. కొరడాలతో కొట్టించుట, తిరి

తీయించుట, గొరిగించి సున్నపుబొట్లు పెట్టించుట, గాడిదపై నూరేగించుట, గుదిగొయ్య తగిలించుట. ఏనుగులచే తొక్కించుట, యిత్యాది దండనలు మన పూర్వులు అమలుపరచియే యున్నారు. గనుక వెనుకటిచట్టముల ననుసరించి ప్రభుత్వము చర్యలను గైకొనినచో లంచగొండులూ, దోపిడీ వ్యాపారకులే గాక తదితర నేరస్థులుకూడా తలలెత్తబోరని మనవి చేయుచూ విరమిస్తున్నాను.

ప్రకా:— సోదర సోదరీమణులారా! ఈనా మిత్రులు ప్రసంగించిన సందేశము లెంతయూ శ్లాఘనీయములై యున్నవి గనుక యీనాటి నుంచి యాచరణరూపము తెల్పగలవు మరియు నా అంత్యోపన్యాసముకూడా కొలదిగా వినవలసియున్నది. ప్రజలు ప్రతిఒక్క చిన్నవిషయమునకూ ప్రభుత్వముపై వొత్తిడిపరచుటచే ప్రజలూ ప్రభుత్వముకూడ అనేక కష్టనష్టములకు గురికావలసియుండును. అరాజకస్థాపకుల సలహాలను విని అసాధ్యమగు సౌకర్యములకు వేతనములు చాలవనియు వివిధ విధములయిన కార్మికులు సమ్మెలుచేసినచో పన్నులు యధికముగా వేయుకయే చాలిన వేతనము కోర్కెలు ప్రభుత్వంగానీ తదితర సంస్థలుగానీ యీయజాలవు. ఒకవేళ యిచ్చిననూ ప్రజలే ఆ భారమును మోయవలసినవారగుదురు. గనుక సహనముతో పాలకులూ ప్రజలూ యేకీభవించి ప్రతివొక్క సమస్యనూ పరిష్కరించుకొనుట ముఖ్యము. మరియు వెనుకబడిన యెరుకల, యేనాది, వుప్పర, యాంద్ర, గొండి మొదలగు జాతులవారు విద్యావిహీనులై అన్నవస్త్రములకు దూరులై చెట్లనీడను తలదాచుకొనుచున్నారు. గనుక మన సౌకర్యములు తగ్గించుకొని వారియభివృద్ధి కోరవలయును. మనలోనుండు వ్యక్తి శక్తులను యరికట్టనిచో మన తోటిసోదరులకు హానికలుగును. గనుక అట్టిశక్తి యరికట్టి స్నేహవాత్సల్యాలతో మెలంగవలయునని కోరుతూ విరమిస్తున్నాను. (తెరవాలును)

## 14

[రంభ ముస్తాబు చేసుకొనుచుండ తెర లేచును. అంతట పురపాలకుడగు మురహరిరావు విచారంతో ప్రవేశం]

రంభ:—చాలా రోజులకు దయచేస్తున్నారే...

పుర:—ఈనడుమ యెన్నో అగాధ సముద్రాలు రానీయకుండా యెదురొచ్చాయి...

రంభ:—ఈదగలిగారా...!

పుర:—రెక్క లుంటే యీదగలిగేవాడినే.

రంభ:—ఏమైపోయాయి.

పుర:—పడిపోయినవి.

రంభ:—పక్షవాతాన పడిపోయాయా?

పుర:—కాదు పదవీ వ్యామోహ కూపములో దూకుటచే పడిపోయినవి.

రంభ:—చికిత్స చేయించుకో లేకపోయారా...!

పుర:—ఈవికలాంగునకు యేదైనా చికిత్స చేయగలుగుతావేమోనని యే గా దయచేశాను.

రంభ:—కావలసినది శారీరక చికిత్సా లేక మానసిక చికిత్సా:

పుర:—రెండునూ సంభవనీయము లే...

రంభ:—అసంభవము. పదవులు దొరికితే నేకాని మానసిక వికాసము దొరుకదు. మానసిక వికాసము దొరికితే నేగాని వికలాంగులు నవ మోహనాంగులు కాలేరు గనుక మీ రేదైన దారిని చూచుకోండి నావలన కాదు...

పుర:—దారి కనుపడక నేగా దయచేశాను...

రంభ:—దానికి నేనేమి చేస్తాను: మనకీ పదవులు శాశ్వతమా మామా! ఇకనైనా అటువంటి వ్యామోహాలు వొదలుకుంటే చంద్రమామలాగు తళుకించి పోతావు. పదవీ వ్యామోహ జాడ్య

స్తులకు తగిన వైద్యశాలలను నూతన ప్రకాశబాబు ప్రతిష్ఠింప నున్నాడుట పోయి మీరుకూడా చికిత్స పొందితే చాలా మంచిది...:

పుర:—హరి హరి! అపర దేవేంద్రుడు యెంతలో దేబేంద్రుడయి పోయినాడూ...!

రంభ:—ప్రజలు లాగివేయుటం మంచిదైపోయింది. లేకపోతే యిదా తథగా వజ్రాయుధమే వుంటే యీ పాటికి చావపొడిచే వాడివే ననుకుంటాను. స్వామీ ప్రజారంజకరమగు యాగాలూ యజ్ఞాలూ చేసే దేవేంద్రుడవైతే యెందుకు దూరమైపోతావూ.? లోగడ యెన్నో మారణ హోమాలు చేయుటవలన బట్టియే మారిపోయావు.

పుర:—నీయందు నావంటి దేవేంద్రులు మారినారు గాని నీవుమాత్రం మారలేదు కదే రంభా!

రంభ:—రాణీమార్కు రూపాయైనా చలామణీ గాకుండా మారిపోతుందేమో గాని మేమెందుకు మారిపోతాము.

పుర:—కుబేరులను కుచేలురను చేయుటయే మారటమా.

రంభ:—మాటలకేమి గాని స్వామీ: ఆనాడు యింకా యూర్వశీ మేనకా తిలోత్తమలను మరి యొక కోటిమందిని తయారు చేస్తే మేమంతా తరిస్తాము. న మీ మంది యేదీ, మీ మార్బలమేదీ, మీ పరివారములేదీ, మీ పరిచారికలంతా యేరీ, విందుకు కెదురువడానికిపోయినారా లేక చిందులు చూడడానికి పోయినారా, పందులుగాయటానికి పోయినారా మీకళ్ళలను పొడలి యే గొంకులలో దూరినారు స్వామీ!:

పుర:—అదృష్టము తొలగిపోతే అన్నీపోతాయి, అన్నిటితోపాటు వారుకూడా తొలగిపోతారు.

రంభ:—ఎచ్చటికి! కళ్ళలకా...!

పుర:—ఏమో...

రంభ:—శుష్కవృ పండెములకా..!

పుర:—ఆ వివరముల నన్నింటినీ యెవరు చెప్పజాలగలరూ.

రంభ:—లేక బ్లాకుమార్కెట్టుగా లేక కాటన్‌మార్కెట్టుగా యే మోటు మార్కెట్టు కేగుతారు స్వామీ:

పుర.—అదిగో బిక్క మొగాలతో వారునూ దయచేయుచున్నారు...

కోటి:—(ఆదుర్దాతో ప్రవేశించి) మహాప్రభూ: కొంపమునిగింది. లేవండి... లేవండి...

మండ:—ఒక చెంపన కుబేరులంతా కూలుతుంటే తమరు యింకా శయ్యాగారమున రంభతో కులుకుతూ కూర్చున్నారా...! లేవండి... లేవండి. స్వామీ!

పుర:—ఇంతలో యేమిమివిరచక పనదోయ్!

మండ:—మనలను విరచకతీసే యే చట్టములు:

కోటి:—మనలను నలుచుకొనితీసే యే శాసనములు:

పుర:—ఇదివరకు అమలులో నున్న చట్టము లేగా...!

కోటి:—కాదు ప్రభూ కాదు.

పుర:—ఇదివరకు అమలులోనున్న శాసనములు కావా.!

మండ:—కావు స్వామీ! కావు!... ఏనాటి శాసనములనో యీ నాటికి బయటికి తీశారు.

కోటి:—ఎప్పటి చట్టములనో యిప్పటికి ఆచరణలోనకు తెచ్చారు.

పుర:—ఆచట్టము లేమిటో శాసనము లేమిటో చెప్పిరాదూడవ కాదుగా. ఊరక గొడవ చేస్తావెందుకూ! గూఢచారులు ఏంటా కేమో.....

కోటి—ఇదిగో చెబుతున్నాను వినండి...

పుర:—సరే తెమల్చు...

కోటి:—మనకు అంటే లంచగొండులకూ, దోపిడీ వ్యాపారకులకూ యుద్ధకాలమునకు ముందున్న స్థిర చరాస్తులను విడచి తదాదిగా నేటి వరకూ అక్రమములేమియుగా గడించిన ధన

కనక వస్తువాహన భూవసతులను పరిభుత్వము వారిపరము చేయ వలయుననియూ, అట్లుచేయుని యెడలనూతనరాజ్యాంగ చట్ట సమ్మతిముగా తొలుత యద్దవాతలూ నిలువువాతలూ వేయ గలుగుదువనియూ. అటుపై కొన్ని కొరడా దెబ్బలు తినవలయు ననియూ, ఆపయిని గొరిగించి సున్నపుబొట్లతో గాడిదపై నూరేగింతుమనియు, అలవిగానిచో యురి శిక్షలను కూడా విధింతుమనియూ, ఇంకా యెన్నో భయంకర క్రూర యవమానకర దండన అరదండనాలకు గురికావలసియుం డుననియూ చట్టము వెలువడినది......

పుర—శివ! శివ! ఎంత మహోపద్రవమావహిల్లినదోయ్!

మం:—ఈ చట్టములే కాదు; ఇంకా యెన్నో చట్టములూ శాసనములూ వెలువడినాయి. నేరస్తులను విచారించుటకు గ్రామ గ్రామములకూ కమిటీలను తయారు చేశారుట. గ్రామపురోభివృద్ధికై కావలసిన సర్వాధికారములనూ ప్రసిడెంటులకే యీయబడినాయుట. అవిధముగా జనాదరణ మహోపాలనాధికారులను ప్రతిబస్తీకీ, ప్రతిపట్టణానికీ గ్రామ గ్రామానికీ యెన్నుకొనబడినారుట. మన పట్టణ నేస్థులను కొందరిని విచారించి శిక్షలను విధించారుట.

కోటి:—అప్పుడే అన్యాయార్జితభూరి విత్తమును గల ఒక్క యూసఫ్‌సరు గారు దాఖలుచేసి వచ్చినాడుట.

మండ:—ఇప్పుడిప్పుడే సుదుపులుగొన్న వేంకటాచలపతీ, పానకాల రాయుడు గారలు సమర్పించి సలాములుగొట్టి జీవన నిర్వాణమును చేసికొనినారుట.

కోటి:—రూపాయలను కొలచి కొలచి విసుకెత్తి మూసికపై పరుండి యున్న గోవిందరాజులగారు సర్వ సమర్పణా మహాయజ్ఞముతో కాళ్ళు చేతులిచ్చి సాష్టాంగ పడుకొన్నారుట.

మం.డ;—ఏ! మా దళాధికారియగు యుబ్రబహీంసాయబునూ, మంగలి గోవిందయ్యను అగ్రహారీకులు, బ్రాహ్మణాది సర్వయ్య

దోపిడీ ముసలమ్మ, యాకూబు హుసేను గారలను విచారించారట. ఇక రేపో మాపో తీర్పు కూడా చెబుతారట. ఒక రేమిటి మహా ప్రభూ! లంచమును గొనిన మా బంట్రోతుతో సహా సమర్పిస్తున్నారు,

కోటి:—ఆఖరకు అనాథాలనీకి అగ్గిపెట్టెను అమ్మిన చిన్న చీకటి దొంగతో సహా జమకడుతున్నాడ.

రంభ—రంభ కూడా జమకడుతున్నారా?

మండ:—జమకట్టాలసిన వారంతా జమకడుతున్నారు.

రంభ:—నే నెందుకు జమకడతానూ నేను చీకటి వ్యాపారస్తురాలను కానుగా.

కోటి:—నువ్వుచేసే దంతా చీకటి వ్యాపారమేగా, లోగడనువ్వు సినిమాలో చిందులు వేయుటకు పదివేలు కాజేసి ఐదువేలకేగా వారికి నీవు రశీదుయిచ్చింది. అదంతా చీకటి వ్యాపారముకాదూ? అసలు నీ బ్రతుకే చీకటి వ్యాపారమాయెను. కాబట్టి జమకట్టక తప్పదు.

రంభ:—జమకట్టుకొని యేమి చేస్తారూ?

మండ:—జమకట్టుకొనిన ధనముతో పెద్ద పెద్ద యంత్రాగారాలను, వైద్యశాలలను నిర్మిస్తారుట. ఇంకా దేశీయ పరిశ్రమలను వృద్ధి చేస్తారుట, కళలను పోషిస్తారుట పంటకాలువలు తీయిస్తారుట, వెనుకపడిన జాతుల కొదువ తీరుస్తారుట,

పుర:—రొఖ్ఖమంతా యెలక్షనులో ఖర్చయిపోయింది. మిగతాదంతా రంభ పేరుతో నున్నది. ఇక వారు నన్నేమిచేస్తారో చూస్తాను.

కోటి:—అల్లుళ్లకు కొంతయిచ్చారు. కూతుళ్ళకు కొంతయిచ్చాను. మిగతాదంతా భార్యాగారి పేరుతో బ్యాంకీలలో మూలుగుతున్నది. గనుక నన్నుమాత్ర మేమిచేస్తారో చూస్తాను.

మండ:—నాకున్నదంతా కటిక రొక్కమే గనుక యిప్పుడే పోయి భూస్థాపనము చేయిస్తాను. ఇక నన్నేమి చేస్తారో చూస్తాను...

రంభ:—ముసలితనంలో లంచాలు పోస్తే విడుస్తారుగా...!

ఋషి వేషముతో ధనంజయుడు ప్రవేశించి:—మీకూ మీ రంభకూ వందనాలు మురహరిరావుగారూ...

ఋషి వేషములో నాగేశంకూడా ప్రవేశించి:— మీ వారసులకూ మీ జేబారసులకూ, మీ మండలాధికారికీ, మీ కోటేశ్వరానికీ కూడా వందనాలు...

పుర:— మహాఋషులు మాలాంటివారికి నమస్కారాలు చేయకూడదు.

ధను:— మహా లంచగొండులకూ, మహాదోపిడీ వ్యాపారులకూ చేయవచ్చును.

నాగే:— మేము ఋషులము గాము పురుషులమే. (అంటూ వేషములను తీసివేయుదురు)

రంభ:—(గాభరాతో) మీరా!

కోటి:—(అంతా బిత్తరపోయి) మా కన్నులలో దుమ్ముకొట్టినది మీరేనా...!

పుర:—(విస్మయముతో) మీరు యింత గారడీ చేస్తారనుకోలేదు.

మండ:—మనలనే కాదు మన తాలూకువారినందరినీ మారు వేషాలతో ఆట పట్టించారట...

కోటి:—గతాస్తికై విచారమెందుకూ ?

రంభ:— మాయింటికేల వచ్చారూ?

నాగే:— మీ కెల్లరకూ శుభలేఖలను యీయవచ్చాము.

ధను:—అంటే వచ్చే మంగళవారమునాడు మన ప్రకాశ కళ్యాణులకు వివాహము గనుక శుభలేఖలను గొనివచ్చాము.

నాగే:—దీనితో పాటు గ్రామపంచాయితీ కమిటీవారి శుభలేఖను కూడా గొనివచ్చాము. పుచ్చుకొని దయచేయండి పెద్దలు! (అని యిచ్చును.)

రంభ:—పాట...

"కళ్యాణమే శుభద కళ్యాణమే॥ వైభోగము
చీకటి బేరగాళ్ళవారికి కళ్యాణమే శుభకర కళ్యా
ణము లంచగొండులకువారికి కళ్యాణమే
శుభకర కళ్యాణమే వైభోగము...

(అంటూ పాడుతూ నృత్యముచేయుచుండగా తెర వాలును)

※

## 15

[న్యాయ పరిశీలనా శాలలో ప్రకాశం, కళ్యాణీ. భాస్కరం, ధనుంజయుడు, నాగేశంగారలు తమ తమ న్యాయవినియమిత పీఠాలపై యాసీనులై యుండగా తెర లేచును] ప్రార్థన......

ప్రకాశం:—నిన్నటి రోజున విచారించిన ద్రోహులకు విధించిన తీర్పులను చదువుము...

ధనుం.—(రికార్డును చూచి) పెట్రోలు డీలరు వీరయ్య గుప్తా చేసిన చీకటి నేరమునకు గాను యావదాస్తిని ప్రభుత్వము వశపరచుకొని కుటుంబ పోషణకుగాను నెలకు నూరు రూపాయల భరణము నిచ్చుట. (2) ఆహార పదార్థాలను నిలువచేసి తాతయ్య రెడ్డి ప్రజానీకానికి హెచ్చుధరలకు విక్రయించెనో వారి మొనట నూరు కొరడా దెబ్బలను కొట్టుచూ యావదాస్తిని ప్రభుత్వము వశపరచుకొనును. (3) పోలీసు దళాధికారియై లంచాలను గోసిన ఇబ్రహీం సాయిబుకు ఉరిశిక్ష! (4) సుబ్బిసెట్టి; మంగలి గురుగోవిందం, అచ్చన్న సెట్టిలు చీకటి వ్యాపారము చేసినందున వ్యాపారార్హత లేకుండా చేయుచున్నది. (5) రామశాస్త్రి, అగ్రహారీకుడూ, సూరిబాబూ, గోపాలశర్మలు ప్రభుత్వోద్యోగులై లంచగొండులై నందున ఉద్యోగములనుంచి తొలగించుట యేగాక వంశపరంపరా వృద్ధో

గా క్షత లేకుండా చేయుడమైనది. దొప్పలపూడి సర్వయ్యా, దోనెపూడి ముసలయ్యా యాకూబ్ హుసేన్, ఎట్టి వెంకన్నా, రామప్పంతులూ వీరు నిరుద్యోగులై, దౌర్జన్య పూరిత ప్రమాదోద్యమాలను లేవదీయుచూ ప్రజానీకానిని రెచ్చగొట్టి ప్రభుత్వమును కూలద్రోయు ద్రోహులుగా విదితమైనందున ప్రభుత్వ భవనముల ముందు తుపాకీలతో కాల్చివేయునట్లుగా తీర్పు యీయడమైనది.........

ప్రకా.—ఇక విచారింపవలసిన కోటేశుని పిలువుము.

జవూను:—కోటేశ! కోటేశ!

కోటి:—చిత్తం!

ప్రకా:—కమిటీవారి రిపోర్టు దాఖలాప్రకారం యీ నమున నీవు దోపిడీవ్యాపారములో గణియించిన యధికలాభమును గైకొని వచ్చి జమకట్టుటకు సిద్ధముగా నున్నావా...?

కోటి:—నాకున్నది లోకుల ఋణఫణాములకు కూడా చాలదు. వ్యాపారములో నాకంతా నష్టమేవచ్చినది. అధికారులకు లంచాలు పోసిపోసీ చేతులు కడుగుకొనినాను ప్రభూ!

ప్రకా!—నీవు చర్యాబద్ధ మాడుతున్నావు జాగ్రత్త సుమా!

కోటి—ఏలినవారికి వాస్తవము నే మనవిచేయుచున్నాను.

ప్రకా—సభ్యులారా! ఈ దేశద్రోహిని కనికరించి విడువరాదు. శిక్ష విధింపుచున్నాను. గాడిపోయి నకిబాజారులో కొండమంగలిచే రేవులుపడ గొరిగించి సున్నపుబొట్లు బెట్టించి వూరగాడిదపై నెక్కించి ఊరేగ్గా వూరేగించి పరాభవపరచిన అస్తిని స్వాధీన పరచుకొనుడు.

జమూను!—ఇక పదవోయ్! పుంకాకోర్! నీకోటివాళ్ళకు జరిమానా వేస్తే బుద్ధివస్తుందా! ఇటువంటి కటికిదండనలు వేస్తేనేగాని బుద్ధిరాదు. పదపుంకాకోర్ (అంటూ పోరకాలతో పోనగొట్టూ తీసుకొని పోవుదురు)

ప్రకా:—ఇక మండలాధిపతిని కూడా పిలవండి.

జమీ:—మండలాధిపతీ! మండలాధిపతీ.

మండ.—చిత్తం!

ప్రకా:—మండలాధిపతిగారూ? ఈ గ్రామకమిటీ యంచనాప్రకారము తమరు గైకొనిన మూడువేల రూపాయల ద్రవ్యమును జమకట్టుటకు సిద్ధముగాయే వచ్చినారా?

మండ:—స్నేహితులు గనుక యుచితముగా నే సహాయపడి యుంటి నేనుగాని తమ రనుకొను విధముగా సంచరించి యుండలేదు.

ప్రకా:—వెండికంచాలను లంచముగా గైకొనినది తమరుకాదా.

మండ:—లంచముగా గ్రహించ లేదు.

ప్రకా:—ఈ వుత్తరములను తిలకించండి...

మండ.—విరోధులు సృష్టించారు.

ప్రకా:—రాజద్రోహీ! న్యాయాధిపతివై యెన్నివిధాల దోచుకొని నదియూ మాకమిటీ మాకు అక్షరాలా తెలియపరచియే యున్నది. గనుక నీకు తగిన దండన విధించుచున్నాము యను భవించుము. నీనికి నూరు కొరడాదెబ్బల శిక్షను విధిస్తున్నాను. అప్పటికీ దాచిన కటికిరొక్కమును యీయకున్నచో అడ్డకాటిలూ నిలువుకాతలూ వేసి యూపై నజికి వుప్పుపాతరలో పూడ్చిపెట్టవలయును. ఇక తీసుకొనిపోండి.

జమీ:—లంచములను గొని మాడాపాలను త్రోసివేసిన వో యధికారీ! ఇక నీ చత్త రేగుతుంది లేవా! (అని గుద్దుకొంటూ తీసుకొని పోవుదురు)

ప్రకా:—రంభనుకూడా పిలవండి.

జమీ:—రంభా! రంభా!

రంభ:—చిత్తం...

ప్రకా.—రంభా! కమిటీ నీపై మోపబడిన నేరములకు సమాధానము నీయగలవా...?

రంభ:—మోహాంధకారులను కాపాడే వ్యాపారమును చేసినాను కాని చీకటివ్యాపారము చేయనేలేదు స్వామీ...?

ప్రకా—సినిమావారికడ పదివేలరూపాయలను గైకొని రైకు వేలకే సమ్మతి పత్రమును వ్రాసి ఇచ్చినది నీవు కాదా? ఇంటిని నూరు రూపాయలకు అద్దెకిచ్చి పాతిక రూపాయలకే ఖరారునామా వ్రాయించుకొని మునిసిపాలిటీవారిని మోసగించుచున్నది నీవు కాదా వ్యాపారమంతా చీకటివ్యాపారమనియే కమిటీరిపోర్టు చేయబడియున్నది. గనుక సమ్మతించి నీవు దాచుకొనిన ద్రవ్యమును ప్రభుత్వపర మొనరింపుము. లేకున్న నీవు ప్రభుత్వ కఠినశిక్షకు గురికాగలవు...

రంభ:—మహానందముగా సమర్పించి దేశారాధనతో జీవితశేషమును ముగించుకొంటాను.

ప్రకా:— రంభా! నేటికి నీవు ధన్యురాలవయి పోయినావు. నీవలన నీజాతికూడ పరమపావనమై పోయినది. నీ త్యాగానికి సంతోషించి వెంటనే నెలకు నూరు రూపాయల వేతన మిచ్చుచున్నాము అరుగవచ్చును.

రంభ:—సంతోషము...

ప్రకా:—ఇక పురపాలకాధికారిని పిలవండి...

జనా:—పురపాలకులవారూ! పురపాలకులవారూ...

పుర:—వస్తున్నాను...

ప్రకా:—మురహరరావుగారూ! సమితీవారి నివేదిక ప్రకారము నేరస్థుడ నని ఒప్పుకున్నావా...?

పుర:—ఒప్పుకున్నాను...

ప్రకా:—నీవు ప్రజలకడ దోచుకొనిన సొత్తు రంభవలన ప్రభుత్వానికి చెందనున్నది. గనుక చట్ట సమ్మతముగా నీకు శిక్షను విధింపుచున్నాను...

పుర:—అనుభవించుటకు సిద్ధముగానే యున్నాను.

ప్రకా:—నీ మూలమున యనాదినుంచీ సకలవిధ శిరసంపత్తులతో తుల

తూగిన యీ పట్టణము బలహీనమయిపోయినది. నీ పూర్వమున పరమ విఖ్యాతి గణించిన యీ మహాపట్టణము పాప భూయిష్టమయి పోయినది. వ్యభిచారమయమై పోయినది. లంచమయమై పోయినది. చీకటి మయమై పోయినది. దినదిన ప్రవర్ధమానమై అమరపురిని ధిక్కరింపజాలసిన యీ పురము నానాటికి క్షీణించి వికలమైపోయినది. గనుక విడచిన పురజనులు సహింపలేరు. నూతన ప్రజాప్రభుత్వ ప్రణాళికానుసారముగా కొరత వేసితిని. అనుభవించుటకు యిక అరుగవచ్చును...

జమా:—పదా ప్రజాద్రోహీ! ఇక నీయాటలు సాగవు లేపదా (తీసుకొనిపోవుదురు) (తెర వ్రాలును)

*

16

(తెర మధ్యలో బాపూజీ నేతాజీ వగయిరాల ప్రతిమలు తాపటము చేయబడి వుండును. కళ్యాణి ప్రవేశించి ముగ్గులు వేయుచుండును. ప్రకాశంగారు ప్రవేశించి వూదువొత్తులు వెలిగించును. పిదప రంభా, నాగేశం, భాస్కరం వగయిరా ప్రముఖులు ప్రవేశించి చనిపోయిన నాయకాగ్రణుల విస్మరించే జాతీయగీతములు భక్తిపూర్వకముగా పాడి వేదికలపై యాసీనులగుచుండగా ధనుంజయుడు పండ్లబుట్టతో ప్రవేశించి)

ప్రకా:—ఈనాడు ఆలస్యముగా వొచ్చావేమోయ్!

ధను:—బాపూజీ వనానికిపోయి పలువిధములైన ఫలాలను సేకరించుకొనవచ్చుటచే యించుక తడవైపోయినది. చూచారా! బాపూజీ నాటిపోయిన మొక్కలకు మనము నీరు తోడిపోయుటచే ఫలితాని కొచ్చాయి. గనుక యిక ప్రజలంతా ఆరగింపవచ్చును.

ప్రకా:—నీ చేతి వాడగానే సమానముగా పంచియియ్యవోయ్ ధనుంజయా;

ధను:—చిత్రం; అందుకే చూస్తున్నా (అని పంచిపెట్టాయును అందరూ ఆరగింతురు)

కళ్యా:—ఇక ప్రసాదం పని తీరిపోయినది.

ప్రకా:—ఇక ముఖ్యవిషయాలను గురించి ముచ్చటించుదాము. భాస్కరం వీరా పోలీసు శాఖీయుల పరిస్థితులనుగుణ్యముగా నున్నాయా...?

భాస్క:—లాఠీలు, పూర్తిగా తుప్పుతిని పోతున్నవి సోదరా...?

ధను:—రహస్య పరిశోధక వర్గీయుల పరిస్థితులుకూడా డీలాగానే పరిణమించాయి.

నాగే-—జైళ్లన్నీ గబ్బిలాలపాలై పోయాయి సుమా భావా! ఇక కచ్చేరీలలో కుర్చీలనే విచారించుకోవాలసొచ్చింది...

ప్రకా—ఎందుచేతా...?

భాస్క:—నేరస్థులు కానపించక పోవుటచేత.

ధను:—లంచగొండుల సంచలనమే లేకుండా పోవుటచేత.

నాగే—దోపిడీ వ్యాపారకులు మందుకైనా కానుపించకుండా పోవుట చేత.

భాస్క:—ఇక త్రాగుబోతులూ, జూదర్లూ, జారులూ, చోరులూ, సోంబేకులూ మచ్చుకైనా దొరకకుండా పోవుటచేత.

పరికా:—మంచిదేగా! ఇకమీకు పని పాటలు వేరోధముగా కలుగ గలవు.

కళ్యా:—ఎందుకని నిశ్శేషముగా ద్రోహులు లేకుండా పోయారో గ్రాహ్యమైనదా ?

భాస్క:—నేరస్థులకు తగిన దండనలను విధి ప్రకా తగా...

ప్రకా:—అందుచేతకూడా.

ధను:—కాదు! కాదు! నీ నా యను బేధము లేకుండా నేరస్థులకు వురిశిక్షలను వేయుటచేత కూడాను.

నాగే:—అదికాదు. ప్రభుత్వభవనముల ముందు ద్రోహులను తుపాకిలచే కాలిపించుటచేత.

కళ్యా:—పాలకులలో కక్షలు తెగులు లేకుండా పోవుటచేతకూడను

భాస్క:—ఇంకా హాతలు వేయించుటచేతా; గౌరవించుటచేత కూడాను.

ధను:—జరిమానాలంటే నిర్లక్ష్యతను మాపే ప్రజలకు బుద్ధివచ్చుట చేత

ప్రకా:—ఇప్పుడు నిజమును గ్రహింపగలిగాను.

రంభ:—చరసాలలంటే నీళ్ళచరలాటముగా చూచు ప్రజలకు ప్రస్తుత ప్రభుత్వమువారు తగిన దండనలను విధించుటచేతకూడా.

ప్రకా:—సంతృప్తికరమైన నీజవాబును మెచ్చుకొని నాను రంభా లేక పోతే మనము లోగడ పాలకుల వలెనే కష్టనష్టాలకు గురియై పోయేవారము...

కళ్యా:—అవమానంతర భయంకరక్రూర చట్టాలను మనము శాసింప గలుగబట్టియే యీనాటి సామ్రాజ్యము రామరాజ్యమును ధిక్కరింపజాల గలుగుచున్నది... మనమైకమత్యతనూ, మన ఖనిజ సంపత్తిని, మన సైనిక బందోబస్తును, ఉత్పత్తిని చూచి పాశ్చాత్యులు భయవిహ్వలులై పోతున్నారు. యేనాడైనా పాలకులు యీ రీతిగా పాలించినట్లు చరిత్రలో చదివినారా!

భాస్క:—భారతదేశములో యేనాడైనా బిచ్చగాండ్రను లెక్కకు వొక్కడుకూడా లేకుండా పోయాడా...

ధను:—అన్యోన్యమైత్రితో ప్రజలూ ప్రభుత్వ పాలకులూ వసియించుచుండబట్టియే దేశము కళ్యాణమయమై పోయింది.

ప్రకా:—ఇక కేంద్ర ప్రభుత్వముతో చర్చించి ఖాళీగానున్న కచ్చేరీలను కళాశాలలగానూ, పరిశ్రమకార్యాలయాలగానూ, మారుస్తాము...

కళ్యా:—అనుపయోగకరమైన చరసాలలను ధర్మశాలలగాను, గోశాలలగాను, వైద్యశాలలగాను, మార్చుకొందాము.

ధను;—ఆపైన మిగిలించిన యుద్ధకారులు వ్యవసాయాస్త్రాలని రుజువుచు సచో వసతులను చూపుదాము కూడాను.

నాగే:—ఇతర దేశములపై నాధారపడకుండా ప్రతివస్తువు మన దేశములోనే ఉత్పత్తి కాగలదు కూడాను.

పరీక్షా:—మిత్రులారా! నేడుకదా సుదినము.

సీ॥ లంచగొండుల వల్ల । త్రుంచివేయుటచేత
కీడు చేసెడివారు । నేడు లేరు
దొంగ వ్యాపారుల । ద్రుంగదీయుటచేత
పీడించు ద్రోహు లీ । నాఁడు లేరు
జారచోరుల వల్ల । చావతన్నుటచేత
పాడు రోగాదుల । పీడు లేదు
దండిగా పంటలు । పండించడము చేత
దాడి చేసెడి భిక్ష । వాఁడు లేదు

కల్లు సారాయు ద్రోలి । ఖలుల కనులు
మాడిపోవుటచేత యీ । నాడు మనకు
వాడవాడల లక్ష్మి । యాడుకొనుచు
భారతాంబకు శోభను । పాడుచుండె

ధను:—ప్రకాశం! కళ్యాణమంటపం స్వాగతమిచ్చుచున్నది. దయ చేయండి...

నాగే:—పెద్దలంతా వివాహ కళ్యాణసందర్భంలో కట్నాలూ కానుకలూ చదివించుటకు వేచియున్నారు...

ప్రకా:—బంధు మిత్రులారా! చదివింపులను గురించి యించుక మనవిచేయుచున్నాను. వినండి లోగడ మన యీ దేశంలో కొంద రధికారులు నిర్లక్ష్యముగా లంచములను గైకొనినారు. మరికొంద రధికారులు ముఖమాటము వలనో స్వకార్యకలాపము లలో కట్నకానుకలను మిషతో యీరకముగా దోపిడీ వ్యాపారులకడనూ, అనుచేయని మెలకువ యధికారులకడనూ దోచుకొనినారు. గనుక ముఖ్యముగా విమర్శిస్తే రెండునూ.

కళా:— యపసవ్యమార్గములో చేరినవనియే నా యభిప్రాయముగనుక యికముందు యట్టివారిని కూడా మఱమ్మత్తుచేయవలసియుండు-నని తెలియపరుపుము...

ధను:— జై ప్రకాశబాబుకు జై...

నాగే:— నూతనప్రభుత్వానికి జై!

మంగళం మహాన్ : శ్రీ శ్రీ శ్రీ

స

స వహా స్తి

స్తి